సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | మంగళవారం 3 నవంబర్ 2026

చేసిన మేలు తోనే జనం ఓట్లు వేస్తారు..!!

....చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి

కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో విస్తృతంగా ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పార్థసారథి

సూపర్ సిక్స్ తో పాటు పరిశ్రమలు తీసుకొచ్చామన్న ఎంపీ పార్థసారథి



అందరి ఓటు సైకిల్ కే
"లేడీస్ టైలర్స్" తో లేడి నేత సవిత.

.....పరిగి గార్మెంట్స్ పరిశ్రమల్లో మహిళా ఉద్యోగులతో మంత్రి సవితమ్మ ముఖాముఖి

.....మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి: మంత్రి సవిత

పరిగి నవంబర్ 2 సీమ వార్త.

మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండల కేంద్రంలో ఉన్న టెక్స్‌పోర్ట్ ఓవెర్సెస్ ఇండియన్1 డిజైన్స్ ఎక్స్పోర్టు గార్మెంట్స్ పరిశ్రమలను మంత్రి సవితమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను కలిసి వారి యోగక్షేమాలు, పని పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నామని తెలిపారు. మహిళల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి మద్దతు తెలపాలని మహిళా ఉద్యోగులకు మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు.









జిల్లేడు బండ పూర్తి చేస్తా.... 23 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తా..!!

.....ముదిగుబ్బలో మంత్రి సత్యకుమార్, ఎంపీ పార్థసారథి ఎన్నికల ప్రచారం

మండల ఎన్డీఏ అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్

....జిల్లేడు బండ రిజర్వాయర్ పూర్తి చేసి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం... మంత్రి సత్యకుమార్

....హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల లైనింగ్‌కు రూ.41 కోట్లు.. ముదిగుబ్బ అభివృద్ధి.



ముదిగుబ్బ, నవంబర్ 02 సీమ వార్త.


స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల తరపున రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, హిందూపురం ఎంపీ పార్థసారథి తో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ముదిగుబ్బ మండల జెడ్పీటీసీ బీజేపీ అభ్యర్థి గొడ్డుమర్రి - మిగతా3లో

కరువు నేలలో... అండర్ గ్రౌండ్‌కు గ్రౌండ్ వాటర్..!!

.....కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కేంద్ర కరువు బృందం.

.....కళ్యాణదుర్గంలో గ్రౌండ్ వాటర్ లెవెల్ పరిశీలన, కుర్లపల్లి గ్రామం వద్ద ఉలవల పంట మరియు కంబదూరు మండలం ములకనూరు వద్ద కంది పంట పరిశీలన..

..... పాల్గొన్న కేంద్ర కరువు బృందం టీమ్ లీడర్ చిన్మయ్ గోట్మారే, సభ్యులు, రాష్ట్ర నోడల్ అధికారి మరియు రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



నాగలూరు, సుద్దబాట్లపల్లి గ్రామాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ఎన్నికల ప్రచారం

:-సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి.

:-కన్వీనర్ శ్రీరాములు,

సీనియర్ నాయకులు నాగలూరు నారాయణస్వామి.

పెనుకొండ అక్టోబర్ 2సీమవార్త. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ మండల పరిధిలోని నాగలూరు గ్రామంతో పాటు మావటూరు పంచాయతీ సుద్దబాట్లపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగలూరు గ్రామంలో ప్రచారం: నాగలూరు గ్రామంలో పెనుకొండ మండల జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య, ఎంపీపీ అభ్యర్థి నాగలూరు ఎంపీటీసీ అభ్యర్థి మమతా ఈశ్వర ప్రసాద్ గార్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ్ఞాజ నారాయణ స్వామి, వీఐా అభ్యర్థి మమతా ఈశ్వర ప్రసాద్, పెనుకొండ టీడీపీ నాయకులు శ్రీరాములు, కోనాపురం కేశవయ్య, బాలాజీ నాయక్, బోయ సోము, కురుబ నంజప్ప, హనుమంత రెడ్డి, వెంకారెడ్డి తదితర నాగలూరు గ్రామస్థులు పాల్గొన్నారు. సుద్దబాట్లపల్లి గ్రామంలో ప్రచారం: అదేవిధంగా మావటూరు పంచాయతీ పరిధిలోని సుద్దబాట్లపల్లి గ్రామంలో మావటూరు ఎంపీటీసీ అభ్యర్థి క్రిష్టమ్మ కుమద్దతుగా టీడీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్టమ్మ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో



పెనుకొండ తెదేపా నాయకులు శ్రీరాములు, కోనాపురం కేశవయ్య, బోయ సోము, మావటూరు ఎంపీటీసీ అభ్యర్థి క్రిష్టమ్మ, నాయకులు గోపాల్, ముద్దన్న, నరసింహప్ప, రామాంజప్ప, మావటూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి -- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట పోలీసు బందోబస్తు.

కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని భద్రతా ఏర్పాట్లు .

స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.

కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర నిషేధిత వస్తువులకు అనుమతి లేదు.

జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్.

ధర్మవరం నవంబర్ 02 సీమ వార్త : శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు, అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసి, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, పేపర్లు తదితర నిషేధిత వస్తువులను తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, భద్రతా విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఏజెంట్లు, ప్రజలు




పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పూల వర్షంతో వైకాపా జడ్పిటిసి అభ్యర్థి కాంతరాజు, వాగేష్ కు స్వాగతం

విజయమే లక్ష్యంగా వైకాపా నాయకుల విస్తృత ప్రచారం

అమరాపురం నవంబర్ 2 ప్రభాతవార్త మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ పరిధిలోని హేమావతి 1 వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి సుమిత్ర బీడీ మూర్తి, హేమావతి 2 ఎంపీటీసీ అభ్యర్థి ఉమాదేవి నంజుండ, హేమావతి 3 ఎంపిటిసి అభ్యర్థి శ్రీనివాస్ ల విజయం కోసం అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి రాష్ట్ర బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్ లు సోమవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు పూలవర్షంతో నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హలుకూరు కాంతరాజు మరియు వాగేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో విఫలమైనట్లు వారు ఆరోపించారు. అమరాపురం మండలంలో అభివృద్ధి పనులు కేవలం శంకుస్థాపనలకే పరిమితమైనట్లు రైతులకు సాగునీరు అందిస్తామని





త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా హారతి చేస్తామని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చెప్పిన మాట కేవలం మాటలకే పరిమితమైనట్లు వారు ఆరోపించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన పార్టీని నమ్మవద్దని, అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన జగన్ నాయకత్వంలోని వైకాపా పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి లకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా హేమావతి ,కెంపక్కనహట్టి, కోరేవు, తంబాలహట్టి వసహట్టి తదితర గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు మాజీ ఎంపీపీ ఈరన్న, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, మాజీ టెంపుల్ చైర్మన్ గోవిందరాయ, మాజీ డీలర్ రంగనాథ్, ఐటీ వింగ్ గొల్లమారనపల్లి చిత్తన్న మాజీ ఎంపిటిసి జయరాం, పంచాయతీ సీనియర్ నాయకులు కోర్రేవు రవీంద్ర వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

క్రీడా రంగంలో మండలానికి గుర్తింపు తెచ్చిన విద్యార్థులు

నెట్ బాల్, ఖో-ఖో పోటీల్లో ప్రతిభ చాటిన సోమలాపురం, పులకుర్తి పాఠశాలల విద్యార్థులు.

డి.హీరేహాల్, నవంబర్ 2 (సీమవార్త): చదువుతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను నిరూపించుకుంటూ డి.హీరేహాల్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందంజలో నిలుస్తున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్‌బాల్, ఖో-ఖో పోటీల్లో సోమలాపురం, పులకుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆవులపల్లిలో జరిగిన నెట్‌బాల్ పోటీల్లో తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు. అండర్-14 విభాగంలో బి.భరత్ (9వ తరగతి), అండర్-17 విభాగంలో కె.నితిన్ (10వ తరగతి), అండర్-19 విభాగంలో బి.చందు (10వ తరగతి) ఎంపికై పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. మరోవైపు పులకుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కె.హేమశ్రీ సాయి, సి.చేతన ఉరవకొండలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ ఖో-ఖో పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరఫున తమ ఆటతీరును ప్రదర్శించనున్నారు. ఒకే మండలానికి చెందిన రెండు పాఠశాలల విద్యార్థులు వేర్వేరు క్రీడా విభాగాల్లో విజయాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల ప్రతిభ వెనుక కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందాలు అభినందించాయి. రాబోయే పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

...ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.. ఎస్పై గురుప్రసాద్ రెడ్డి





డి.హీరేహాల్, నవంబర్ 2 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డి.హీరేహాల్ ఎస్పై గురుప్రసాద్ రెడ్డి సూచించారు. మండలంలోని దొడగట్ట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో గొడవలు, అరాచకాలు సృష్టించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పై గురుప్రసాద్ రెడ్డి కోరారు.

దర్గా హెున్నూరులో వారపు సంతలో చోరీల కలకలం.. వ్యాపారస్తుల ఆవేదన!

బొమ్మనహాల్, నవంబర్ 2 -- సీమ వార్త: బొమ్మనహాల్ మండలంలోని దర్గా హెున్నూరు గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే వారపు కూరగాయల సంతలో చోరీలు జరుగుతున్నాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతకు వచ్చే కొంతమంది వ్యక్తులు కూరగాయలు కొనుగోలు చేసే ముసుగులో టమోటాలు, పచ్చిమిర్చి, బీరకాయలు, వంకాయలు తదితర కూరగాయలను డబ్బులు చెల్లించకుండా తీసుకెళ్తున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.రెండువైపులా కొనుగోలుదారులతో రద్దీగా ఉండే సంతలో ఇలాంటి ఘటనలను గుర్తించడం వ్యాపారులకు కష్టంగా మారుతోంది. ముఖ్యంగా కష్టపడి పండించిన లేదా కొనుగోలు చేసి సంతలో అమ్మకానికి తెచ్చిన కూరగాయలు చోరీకి గురవుతుండటంతో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే మహిళా వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడి, రవాణా ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు ఈ చోరీలు మరింత భారంగా మారుతున్నాయి.సంతలో క్రమశిక్షణ, భద్రత కల్పించేందుకు సంబంధిత పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాపారులు కోరుతున్నారు. ముఖ్యంగా సంత జరిగే ప్రధాన కూడళ్లు, కూరగాయల విక్రయ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

బొమ్మనహాల్ మండలంలో ఎంపీటీసీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను కలిసిన అభ్యర్థులు

బొమ్మనహాల్, నవంబర్ 2 -- సీమ వార్త: బొమ్మనహాల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ తమ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల ఎంపీటీసీ అభ్యర్థులు గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు మద్దతు తెలపాలని కోరుతున్నారు.ప్రచారంలో భాగంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతోందని ప్రచారం చేస్తున్నారు.గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధాప్య పింఛన్ల పెంపు, తల్లికి వందనం వంటి పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో రూ.3 వేలుగా ఉన్న పింఛనును రూ.4 వేలకు పెంచడం, అర్హులైన వివిధ వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కూడా ప్రస్తావిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళు న్నారు.అదేవిధంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా అభ్యర్థులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెబుతున్నారు.ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు ప్రచార వేగాన్ని మరింత పెంచారు. గ్రామాల్లోని ప్రతి ఓటరును కలుస్తూ తమ ఎన్నికల గుర్తు సైకిల్‌కు ఓటు వేసి గెలిపించాలని కూటమి అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి రాజేష్ విస్తృత ప్రచారం



అమరాపురం నవంబర్ 2 ప్రభాతవార్త మండలంలో పరిధిలోని చిట్నడుకు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-2 వైకాపా అభ్యర్థి రాజేష్ ఎన్నికల ప్రచారం సోమవారం విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారాన్ని స్థానిక వైకాపా నాయకులతో కలసి నిర్వహించారు. హలుకూరు--2ఎంపీటీసీ అభ్యర్థి రాజేష్ మరియు స్థానిక వైకాపా నాయకులతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వైకాపా అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంత రాజుకు మరియు ఎంపిటిసి గా తనకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. జగన్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అందించారని అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపిస్తే మీరు ఇచ్చే విజయం వైకాపా అధినేత జగన్ కు కానుకగా ఇద్దామని ఈ సందర్భంగా అభ్యర్థి రాజేష్ ప్రజలను కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా నాయకులతో పాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులుమనూ, శివ, నాగరాజు, మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు

వైకాపా జడ్పిటిసి అనురాధమ్మ గెలుపు కోసం కుమారుడు శ్రామికవేత హరీష్ రెడ్డి విస్తృత ప్రచారం...



నంబులపూలకుంట:నవంబర్ 02 (సీమవార్త): నంబులపూలకుంట మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి, ముసలి రెడ్డి గారి అనురాధమ్మ, ఎన్. పీ.కుంట 2 ఎంపీటీసీ అభ్యర్థి తుమ్మలూరి భాస్కర్ గెలుపు కోసం ముసల్ రెడ్డి గారి యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి, వైకాపా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా జడ్పిటిసి, ఎంపిటిసి విజయం కోసం బందారు చెట్లపల్లి, చల్లపల్లి వాండ్లపల్లి, పోరెడ్డి వారి పల్లి, వంకమద్ది, గురికానివారి పల్లి, పెదరాంపల్లి, పుల్లగూర వారిపల్లి, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , పుల్లారెడ్డి, భయ్యా రెడ్డి, రామచంద్రారెడ్డి, వీరితోపాటు పలువురు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతంగా రక్త దానం చేసిన కానిస్టేబుల్ దాదా కలందర్



గుంతకల్ నవంబర్ 2 సీమా వార్త సోమవారశీ గుంతకల్లు పట్టణములోని గోపి బ్లడ్ బ్యాంక్ నందు స్వచ్ఛతంగా రక్త దానం చేసిన కసాపురం పోలీస్ స్టేషన్,పోలీస్ దాదా కలందర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వల్ల చేసే ఒక యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలదు.గుండె ఆరోగ్యం రక్తదానం చేయడం వల్ల శరీరంలో అదనపు ఇనుము తగ్గుతుంది, దీనివల్ల రక్తం చిక్కబడకుండా ఉంటుంది మరియు గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది,ఈరోజుతో 11వసారి రక్తదానం చేశాను అన్నారు, అనంతరం లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ రక్త దానం చేయండి నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడుదాం, అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని, ప్రధానం ఒకరు ప్రాణాన్ని నిలుపుతుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. నేను పిలిచిన వెంటనే రక్తదానం చేసిన రక్తదాతలకు పాదాభివందనమని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఎన్ పి కుంట డ్రైవర్ మృతి..





నంబులపూలకుంట, నవంబర్ 2 తెలుగు స్వరం బ్యూరో, కర్నూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల కేంద్రంలోని చెందిన కారు డ్రైవర్ ఉప్పుతోళ్ల మల్లికార్జున వయసు 38 మృతి చెందాడు. ఈ సంఘటన కర్నూల్ , హైదరాబాద్ జాతీయ రహదారిలో ఘటన చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన సమాచారం మేరకు మల్లికార్జున కారు ఓనరు డ్రైవర్గా ఉంటూ నంబులపూలకుంట నుంచి కారులో హైదరాబాదు బావమరిదితో ప్రయాణించాడు. కారు బావమరిది డ్రైవింగ్ చేస్తూ నిద్దర మత్తు లోకి పోవడంతో కర్నూల్ సమీపంలో ఆగి ఉన్న ఐచర్ను కారు ఢీకొనడంతో మల్లికార్జునఅక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బావమరిది డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.

బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి.



ధర్మవరం నవంబర్ 2 సీమ వార్త: ధర్మవరం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నవంబర్ 5వ తేదీన నిర్వహించబడే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన ఓటుకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, తదితర వాటిని ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి, డిడిఓ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా వచ్చిన బ్యాలెట్ పేపర్లలో డ్యామేజ్ ఉన్న వాటిని తొలగించాలని తెలిపారు. మొత్తం 8 టేబుల్స్ లో ఒక సూపర్వైజర్ తో పాటు ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నబి, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

అనుబంధ పంటల సాగుతో రైతులకు లాభాలు

టి సుండుపల్లి నవంబర్ 2సీమ వార్త మండల పరిధిలోని మడితాడు గ్రామానికి చెందిన రైతు సాహెబ్ పీర్ తన మూడు ఎకరాల మామిడి తోటలో అలసంద, పెసర, మినుములు, కందులు, ఆముదం, జీలుగ, జనుము తదితర అనుబంధ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత మూడేళ్లుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఈ పంటలను సాగు చేయడం వల్ల భూమిలో పోషకాలు పెరిగి, నేల సారవంతంగా మారడంతో పాటు రసాయన ఎరువుల ఖర్చు తగ్గిందని తెలిపారు. ఈ విధానాన్ని రైతులందరూ అనుసరించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం మోడల్ మేకర్ వీరనాగయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, శివరాం, ప్రసాద్, సిద్ధయ్య పాల్గొన్నారు

జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ విస్తృత ప్రచారం



ఓబుళదేవరచెరువు (నవంబర్3)సీమవార్త: మండల జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ మండలంలో శుక్రవారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండల కేంద్రమైన ఓడి చెరువుతోపాటు వీరప్పగారిపల్లి, నాయనాకోట,బోడి గుండ్లపల్లి, నవాబుకోట,చెరువు మునప్పగారిపల్లి, గజ్జ బండ తండా గ్రామాలలో స్వతంత్ర అభ్యర్థి తమ మద్దతుదారులతో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సాతర్ల మంజునాథ్ మాట్లాడుతూ... ఇప్పటికి ఎందరో అర్హులైన లబ్ధదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆయన పలు విమర్శలు చేశారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు నిస్వార్థంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా తాను జడ్పీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగినట్లు ఆయన చెప్పారు.స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థికి గ్రామాల్లోని మహిళలు, వృద్దులు,యువకులు సానుకూలంగా స్పందన వచ్చింది.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మద్దతుగా నాయకులు రామచంద్ర,సాయి, శ్రీనివాసులు,సుధాకర్, సుబ్బరాజు, అంజనమ్మ, రత్నమ్మ, నాగవేణి,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

ధర్మవరం డి.ఎస్.పి. బి.వి జగన్నాథ రాజు.



ధర్మవరం నవంబర్ 2 సీమ వార్త : ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా చర్యలపై అధికారుల పరిశీలన చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు బి.ఎస్.ఆర్. బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ధర్మవరం సబ్ డివిజన్ డీఎస్పీ బి.వి జగన్నాథ రాజు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ధర్మవరం వన్ టౌన్ సీఐ రెడ్డప్ప లు పరిశీలించారు.కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.కౌంటింగ్‌కు సంబంధించిన అధికారిక సమాచారం మాత్రమే ప్రచురించాలని, ధృవీకరించని లేదా సంబంధంలేని సమాచారాన్ని ప్రచారం చేసి ప్రజల్లో అనవసర ఆందోళన కలిగించవద్దని డి.ఎస్.పి సూచించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ బి వి జగన్నాథ రాజు హెచ్చరించారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఓటరును కలుస్తూ ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు.....



గాండ్లపెంట నవంబర్ 2 సీమ వార్త .....మండల పరిధిలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చామలగొంది ఎంపీటీసీ అభ్యర్థి ఆస్మాభి, జడ్పీటీసీ అభ్యర్థి రోహిణి సోమవారం కురుమామిడి గ్రామంలోని పాయకట్టు, పోతులవాండ్లపల్లి, పూజారిగుట్ట ప్రాంతాలతో పాటు చామలగొంది పంచాయతీ పరిధిలోని సింగనివారిపల్లి, భయ్యారెడ్డిపల్లి, రెడ్డివారిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థి ఆస్మాభి, జడ్పీటీసీ అభ్యర్థి రోహిణిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో తమకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఓటర్లను కలిసి మద్దతు కోరుతూ అభ్యర్థులు ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అజంతుల్లా, మహమ్మద్ పిరా మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

రెడ్డిపల్లి ఎన్నికల ప్రచార రోడ్ షో లో.... ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ: నవంబర్02 (సీమ వార్త): జరుగునున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పిటిసి, ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆయా పంచాయతీ ల ఎంపీటీసీల,జడ్పిటిసి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జరుగునున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పిటిసి ల ఎన్నికలు చాలా కీలకమైనవని,ప్రతి ఒక్కరూ ఎంపీటీసీ,జడ్పీటిసి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అంతేకాక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓటు వేయాలని ఆమె ఆయా గ్రామాల ప్రజలను కోరారు. దీంతో గడచిన 2019 నుంచి 2024 వరకు వైస్సార్సీపీ అభివృద్ధిని చీకటిలోకి నెట్టడం తో పాటు అభివృద్ధి శూన్యమన్నారు.అయితే అక్రమ కేసులు పెట్టడం, ప్రజావేదికను కూల్చడం, బుషి కొండ అమరావతిని కూల్చడంతోపాటు మూడుముక్కాలటగా ఆడుకున్నరని అన్నారు. అంతేకాక దేశాన్ని అప్పులపాలు చేశారన్నారు. సంక్షేమ కార్యక్రమాలు లేవు ప్రతి స్కీం ని,స్కామ్ గా మార్చారని ఎద్దేవా చేశారు. దీంతో జరగనున్న ఎంపీటీసీ,జెడ్పిటిసి,స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లో లక్ష కోట్ల పై చిలుకుగా యుద్ధ విమానాల తయారీ కేంద్రాన్ని తీసుకురావడం జరిగిందని,దీంతో యుద్ధ విమానాల తయారీ కేంద్రాన్ని తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. కావున ప్రతి ఒక్కరూ తెలుసుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి,వైస్సార్ పార్టీ కి గుణపాఠం చెప్పాలన్నారు. దీంతో కూటమి ప్రభుత్వం పెన్షన్ లు,ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో మన కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు.కావున ప్రజలు అభివృద్ధి కే పట్టం కట్టి ఎంపీటీసీ,జడ్పీటీసీ అభ్యర్థులు సరోజ బాయి,ఎంపీటీసీ అభ్యర్థి దాదిరెడ్డి అరుణ,ఎంపీటీసీ అరుణకుమారి లను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార రోడ్ షో కార్యక్రమం లో దాదిరెడ్డి సాంబశివారెడ్డి, కులశేఖర్ నాయుడు, గణేష్,అబ్బాస్ ఖాన్, నాగభూషణ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వళ్లూరులో నక్క దాడి: ముగ్గురికి గాయాలు.





పావగడ: నవంబర్ 2 సీమ వార్త పావగడ: తాలూకాలోని వళ్లూరు గ్రామం ఎస్సీ కాలనీ పరిధిలో నక్క దాడిలో ముగ్గురు గాయపడ్డారు. గ్రామ శివార్లలో సోమవారం ఉదయం కాలకృత్యానికి వెళ్లినప్పుడు ముత్యాలమ్మ (52)పై పొదల్లో ఉన్న నక్క ఒక్కసారిగా దాడి చేసింది. ఆమె కేకలు వేయడంతో రక్షించేందుకు వచ్చిన రామన్న, హుసేనమ్మపైనా కూడా నక్క దాడి చేసింది. స్థానికులు వెంటనే గాయపడిన వారిని తిరుమణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముత్యాలమ్మకు ముక్కు, కాలుకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యుల సూచన మేరకు బెంగళూరు విక్టోరియా ఆసుపత్రికి తరలించారు. రేంజ్ ఫారెస్ట్ అధికారి రాకేష్, డిప్యూటీ రేంజ్ అధికారి సలార్ అహ్మద్ విక్టోరియా ఆసుపత్రికి వెళ్లి ముత్యాలమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ముక్కుకు తీవ్ర గాయం కావడంతో శస్త్రచికిత్స అవసరమని, ఖర్చును శాఖ భరిస్తుందని ఆర్ఎఫ్ఓ రాకేష్ తెలిపారు. ఊరిలోకి వచ్చిన నక్కను కుక్కలు కరిచి చంపాయి.

చంద్రబాబు పాలనతోనే గ్రామాల అభివృద్ధి

"మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి



ఓబుళదేవరచెరువు (నవంబర్3)సీమవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం తోనే గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాయని మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఓడి చెరువు,తుమ్మల కుంట్లపల్లి,సుందరయ్య కాలనీ,మిట్టపల్లి, వనుకువారిపల్లి తదితర గ్రామాల్లో మాజీమంత్రి పల్లె తెదేపా అభ్యర్థులకు మద్దతుగా ఇంటింట ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ లభివృద్ధి కోసం ప్రతి ఏడాది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా నేరుగా స్థానిక సంస్థలకే విడుదల కావాలంటే చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.కనుక తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సిరియాల ప్రసాద్, ఎంపిటిసి అభ్యర్థులకు మీ విలువైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీమంత్రి పల్లె టిడిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర,ఎంపిటిసి అభ్యర్థులు పిట్టా ఓబుళ రెడ్డి,మోపూరి అంజినప్ప,జిలా జిర్ల శ్రీనివాసు రెడ్డి,రజియా, రోహిణి తోపాటు నాయకులు జొళి బాబా,గెన్నె వెంకటేష్ నాయుడు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, సురేష్,బుద్దల ప్రవీణ రెడ్డి,బుద్దల గోపీనాథ్ రెడ్డి,డీలర్ ఆరీఫ్ ఖాన్,సౌది నాగరాజు, చికెన్ షాను,రియల్ ఎస్టేట్ శీన,షబ్బీర్ భాష,చాంద్ భాషా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసీల్దార్



టి సుండుపల్లె, నవంబర్ 02సీమ వార్త మండల పరిధిలోని మురుసు తుపాను ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వేణుగోపాల్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

జోరుగా కొనసాగుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమం



మడకశిర నవంబర్ 2 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలం రాళ్ళపల్లి, జంబులబండ ,హిరేతుర్పి, కే ఎన్ పల్లి,మందలపల్లి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ , జిబి కరుణాకర్,జడ్పీటీసీ అభ్యర్థి భాగ్యమ్మ అశ్వర్థ, ఎంపిటిసి అభ్యర్థులు, మండల కన్వీనర్ డియల్ యంజరేగౌడ్, మాజీ సర్పంచులు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

సామాజిక రుగ్మతలపై కలంతో పోరాడిన పానుగంటి లక్ష్మీనరసింహారావు



ప్రొద్దుటూరు, నవంబరు 2, (సీమవార్త): హాస్యం, వ్యంగ్య రచనల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం కలిగించిన ప్రముఖ కవి, రచయిత పానుగంటి లక్ష్మీనరసింహారావు అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం పట్టణంలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో పానుగంటి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆడిటర్ సాధు గోపాలకృష్ణ, న్యాయవాది సి.వి. సురేష్, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పానుగంటి రచనలు హాస్యాన్ని పంచుతూనే సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా ఉండేవని తెలిపారు. ఆయనకు విశేష గుర్తింపు తెచ్చిన 'సాక్షి' వ్యాసాలు ఆనాటి సమాజంలోని దురాచారాలు, మూఢనమ్మకాలపై పదునైన వ్యంగ్యాస్త్రాలుగా నిలిచాయని పేర్కొన్నారు. నవ్వుల వెనుక సామాజిక సందేశాన్ని అందించడం ఆయన రచనా శైలిలోని ప్రత్యేకతగా అభివర్ణించారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పానుగంటి సాహిత్యం నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికమని అన్నారు. సమాజంలోని లోపాలను సాహిత్యం ద్వారా ప్రశ్నించిన ఆయన రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోగా గంగాధర్, సంస్కృత అధ్యాపకుడు రమణ, రెవెన్యూ అధికారులు గోవింద్ మోరే, కరీముల్లా, ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి, బీజేపీ యువ నాయకుడు చిరంజీవి, భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ నాగ సుమంత్, చంద్రమౌళి, పలువురు ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

పారదర్శకత నిజాయితీ నిబద్ధత కలిగిన కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి

స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పీటిసి ఎంపిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అమరాపురం నవంబర్ 2 ప్రభాతవార్త రాష్ట్రంలో పారదర్శకత నిజాయితీ నిబద్ధత కలిగిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో పరిపాలన చేస్తున్నట్లు ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ఆదరించాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సోమవారం పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పతో పాటు 16 మంది ఎంపీటీసీల విజయం కోసం మండలంలోని బసవనపల్లి, ఆలదపల్లి, కేశివరం,హేమావతి, నిద్ర గట్ట, మద్దనకుంట, హలుకూరు,అమరాపురం, తమ్ముడేపల్లి, వలస, అగ్రహారం గ్రామపంచాయతీలలో విస్తృతంగా సోమవారం పర్యటించారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే గల్లి నుండి ఢిల్లీ వరకు ఉండే కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. ముఖ్యంగా కులరాజకీయాలకు వైకాపా నాయకులు దిగుతున్నారని కులాలు మతాలు పట్టుకున్న ఏ నాయకుడు కూడా రాజకీయాల్లో మునగడ సాధించలేరని, మనందరి కులం కేవలం తెలుగుదేశం పార్టీ అని దీని అర్థం చేసుకొని జిల్లా పరిషత్, ఎంపిటిసి ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. వైకాపా గెలిచినా కూడా అభివృద్ధి చేయడానికి సాధ్యం కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామాల్లో ఉండే త్రాగునీరు సిసి రోడ్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని ఏలినో ప్రభావం కారణంగా వర్షాలు కురవక త్రాగునీటి ఎద్దడి ఏర్పడినట్లు పేర్కొన్నారు. చెరువులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రయత్నించి ఆలదపల్లి వరకు తీసుకొచ్చామని అయితే ప్రకృతి విపత్తు కారణంగా ముందుకు తీసుకురాలేకపోయామని చెరువులకు సాగునీరు అందించే విషయంలో కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయంలో ప్రజాప్రతినిధి ప్రతి చిన్న పనికి కూడా డబ్బులు వసూలు చేసే వారిని మూడేళ్ల కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గంలో ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రజలకు సేవ చేసామన్నారు. వక్కలిగ సమాజం కళ్యాణమండపం నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని అందజేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ



జెడ్పిటిసి నరసింహామూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మారుతి ప్రసాద్, విశ్వేశ్వర, దాదాపీర్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్, కృష్ణమూర్తి, కో కన్వీనర్లు మంజు తారక్ మాజీ జెడ్పిటిసి పిఆర్ మూర్తి, ఎంపీటీసీ అభ్యర్థులు అమరాపురం నాగరాజు, రఘు, నాగమణి, రామకృష్ణ, ఈడిగరంగమ్మ, వనజా శివ శంకర్ ,జలజాక్షి జయకుమార్, నారాయణప్ప,రంగమ్మ, ప్రభావతి శ్రీనివాస్, ఆనంద్ కుమార్, ప్రమీలమ్మ నాగరాజ్, గంగమ్మ, లతా నాగరాజ్, కళ్యాణమ్మ, శ్వేతా నగేష్ తదితరులతోపాటు టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ పూల వర్షంతో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలను టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి జనసేన నాయకుల సమక్షంలో స్వాగతం పలికారు

నేడే గుంతకల్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

ఏజెంట్లు మరియు విజయం సాధించిన అభ్యర్థులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు పాటించాలి

డి.ఎస్.పి బి శ్రీనివాస్ రావు,

గుంతకల్ నవంబర్ 2 సీమా వార్త గుంతకల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు గుంతకల్ పట్టణం కసాపురం రోడ్డులోని సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్‌లో గుంతకల్ డీఎస్పీ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.ఎన్నికల కౌంటింగ్‌కు వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి.కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర నిషేధిత వస్తువులను తీసుకురాకూడదు.కౌంటింగ్ కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద పోలీసులచే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించబడతాయి. పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలి.కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి గుంపులు గుమిగూడకుండా పోలీసులకు సహకరించాలి.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించరాదు.

విజయం సాధించిన అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు

గుంతకల్ పట్టణంలో సెక్షన్ 144 మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన వెంటనే విజయం సాధించిన అభ్యర్థులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదు .టపాసులు పేల్చడం, డీజేలు, మైక్ సెట్లు ఏర్పాటు చేసి ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధం.ప్రత్యర్థి అభ్యర్థులను లేదా వారి అనుచరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు పాల్పడడం చేయరాదు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సందేశాలను ప్రచారం చేయరాదు.పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలి.

పోలీసుల నిఘా మరియు హెచ్చరిక

ఎన్నికల కౌంటింగ్ కేంద్రంతో పాటు గుంతకల్ పట్టణంలోని ప్రధాన వీధులు, ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం



పర్యవేక్షణ నిర్వహించబడుతుంది. అవసరమైన పోలీస్ బందోబస్తు మరియు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికల నియమావళిని లేదా అమలులో ఉన్న ఆంక్షలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బీసీల రాజకీయ అవకాశాలను కాలరాస్తూ సోదరుడి కోసం రిజర్వేషన్లు మార్చారు:

రాచమల్లు ధ్వజం



ప్రొద్దుటూరు, నవంబర్ 2,(సీమవార్త): ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పదవిని తన సోదరుడు నంద్యాల రాఘవరెడ్డికి కట్టబెట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి రిజర్వేషన్ల మార్పునకు ప్రయత్నించారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. బీసీలకు రాజకీయంగా రావాల్సిన అవకాశాలను దూరం చేస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయ వ్యవస్థను ఉపయోగించుకున్నారని విమర్శించారు. సోమవారం స్థానిక దొరసానిపల్లెలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి రిజర్వేషన్ల మార్పు విషయంలో వైసీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని రాచమల్లు తెలిపారు. అయినప్పటికీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఈ అంశంపై స్పందించలేదన్నారు. బీసీలకు చైర్మన్ పదవి కేటాయిస్తే గెలుపు అవకాశాలు తక్కువగా ఉంటాయని, సమర్థవంతమైన నాయకత్వం అందించలేరనే అభిప్రాయాన్ని ఎమ్మెల్యే స్వయంగా ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొన్నారని ఆరోపించారు. ఓసీలకే సమర్థవంతమైన నాయకత్వం అందించే సామర్థ్యం ఉందన్నట్లుగా మాట్లాడటం బీసీలను కించపరచడమేనని అన్నారు. బీసీలు కేవలం ఎన్నికల్లో ఓట్లు వేసేందుకే పరిమితం కావాలా అని ప్రశ్నించారు. ఓసీ జనరల్ రిజర్వేషన్ కేటాయింపు వెనుక ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రయోజనం ఉందని, తన సోదరుడిని చైర్మన్ చేయడానికే ఈ వ్యవహారమంతా నడిపించారని విమర్శించారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఓటు హక్కు లేని నంద్యాల రాఘవరెడ్డికి పోటీ చేసే అవకాశం కల్పించడంలోనూ అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2026 జనవరి నాటి ఓటర్ల జాబితాలో ఆయన పేరు లేకపోయినప్పటికీ, హైకోర్టులో లంచ్ మోషన్ ద్వారా ఓటు నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. కోర్టు రికార్డుల ప్రకారం వ్యవహరించాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, రెండు రోజుల వ్యవధిలో ఓటర్ల జాబితాలో మార్పులు ఎలా జరిగాయో జిల్లా కలెక్టర్ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రత్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తే రాఘవరెడ్డి గెలుపు కష్టమనే ఉద్దేశంతో నామినేషన్ల దశ నుంచే అడ్డంకులు సృష్టించారని రాచమల్లు ఆరోపించారు. పోలీసుల ద్వారా నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పరిశీలనకు అభ్యర్థులు హాజరుకాకుండా చేయడం, నామినేషన్ పత్రాలను చించివేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని అన్నారు. అనంతరం నామినేషన్ల ఉపసంహరణ సమయంలోనూ ఒత్తిళ్లు తీసుకొచ్చి పోటీ లేకుండా చేశారని విమర్శించారు. చివరకు చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్లను ఏకగ్రీవంగా ఎన్నుకునే పరిస్థితి కల్పించారని, దీనిని ప్రజాస్వామ్య విజయంగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. దాదాపు రూ.6 కోట్ల విలువైన భూమి చేతులు మారిన వ్యవహారంపైనా ఆయన ఆరోపణలు చేశారు. ఈ పరిణామాలపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీలోని బీసీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలను గుర్తించి రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల హక్కుల కోసం స్పందించాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలకు అన్యాయం జరుగుతున్నా మౌనంగా ఉండటం సమాజానికి మంచిది కాదన్నారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతాయని, ఎగ్జిబిషన్ ఆదాయం, బొల్లవరం మున్సిపల్ ప్లాట్ల విక్రయాల విషయంలో అక్రమాలకు అవకాశం ఉందని రాచమల్లు ఆరోపించారు. ప్రజల ఆస్తులు, మున్సిపాలిటీ ఆదాయాన్ని కాపాడేందుకు వైసీపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. పట్టణంలో నిరంకుశ పాలనకు అవకాశం ఏర్పడిందని, ప్రజలు భవిష్యత్తులో తమ ఓటు హక్కు ద్వారా తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, మాజీ కౌన్సిలర్లు అనిల్, పిట్టా భద్రమ్మ, గుర్రం లావణ్య, నాయకులు భీమునిపల్లె నాగరాజు, బండారు సూర్యనారాయణ, గంజికుంట ఆంజనేయులు, పన్నీటి కాశయ్య, మురళి, మహిళా నాయకురాలు గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

లిస్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లాలో సన్నాహాలు.. కేంద్రాల ఎంపిక పూర్తి

ఐదు డివిజన్లలో ఎన్నికల సామగ్రి పంపిణీ, భద్రత, ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక ఏర్పాట్లు



కడప, నవంబర్ 2, (సీమవార్త): జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం కార్యాచరణను వేగవంతం చేసింది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఐదు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వెల్లడించారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, సఖన్, బి.మట్టం, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులాన్ని కేంద్రంగా ఎంపిక చేశారు. జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కేటాయించారు. అదేవిధంగా కడప డివిజన్‌లోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కేంద్రంగా నిర్ణయించారు. పులివెందుల డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల, వేముల, వేంపల్లె మండలాలకు పులివెందులలోని జెడ్పీహెచ్ఎస్, రామనప్ప సత్రం, అన్నకాలమగుడు పాఠశాలలను కేటాయించారు. రాజంపేట డివిజన్‌లోని నందలూరు, రాజంపేట, టి.సుండుపల్లి, వీరబల్లి మండలాలకు రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్రంగా ఖరారు చేశారు. ఎన్నికల విధులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను ఎంపిక చేసిన కేంద్రాల్లో ముందుగానే సమకూర్చాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో బారికేడ్ల ఏర్పాటు, భద్రతాపరమైన చర్యలను పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు నిబంధనల ప్రకారం పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేసి ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.

ఫలితాలపై ఉత్కంఠ

:-మొత్తం కౌన్సిలర్లు 23. :-నేడు ఓట్ల లెక్కింపు.

:-టీడీపీ కి 19. :-వైఎస్సార్ 2లేదా3.

:-జనసేన కు 1. :-బీజేపీ కి 1 స్థానం.



పెనుకొండ నవంబర్2 సీమవార్త. పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5 గంటలకు ముగిసింది.నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ లో ఉన్న ఓటర్లందరికి ఓటు వేసే అవకాశం కల్పించారు.మున్సిపాలిటీ పరిధిలో 22327 ఓటర్లు ఉండగా 11497 పురుషులు, 10828 స్త్రీలు ఉన్నారు.ఇందులో 17991 మంది ఓటర్లుతమ ఓటు హక్కును వినియోగించుకు న్న ట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఎక్కడా కూడ రిగ్గింగ్ వంటి సమస్యలు,సంఘటనలు జరగ కుండా పోలింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంతంగా ముగిసింది.3న (నేడు) ఓట్ల లెక్కింపు అదేరోజున ఫలితాలు ప్రకటించ నున్నారు.పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 23 కౌన్సిలర్ స్థానాలుండగా టీడీపీ కి19,వైఎస్సార్ కు 2,జనసేన 1,బీజేపీ కి1 వార్డు రావచ్చని ఆశావాహులు వ్యక్తం చేస్తున్నారు.5, 19వ వార్డులో అధికంగా క్రాస్ ఓటింగ్ జరిగిన ట్లు సమాచారం. 5 వ వార్డులో ఓకే సామాజిక వర్గానికి చెందిన వైసీపీ చైర్మన్ అభ్యర్థి,కూటమి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఒకే సామాజిక వర్గానికి చెందిన వాల్మీకులు ఉండడంతో కూటమి చైర్మన్ అభ్యర్థి కి భారీగా క్రాస్ ఓటింగ్ ఎపేక్ట్ జరిగినట్లు సమాచారం. అయితే కూటమి అభ్యర్థి త్రివేంద్రనాయుడు తమ సమీప ప్రత్యర్థి జంపు శ్రీనివాసులుపై 3వేలు పై చీలుకతో గెలువ నున్నట్లు ఆశావాహులు వ్యక్తం చేస్తున్నారు.

దోమల నియంత్రణతోనే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట

బొల్లవరంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే.. ప్రజలకు అవగాహన



ప్రొద్దుటూరు, నవంబర్ 2 (సీమవార్త): సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పట్టణంలోని బొల్లవరం ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహాయ మలేరియా అధికారి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు వ్యాధుల నివారణ మార్గాలను వివరించడంతో పాటు ఇంటింటా పర్యటించి లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాధు శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల్లో అపరిశుభ్రత, నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండే పాత్రలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. దోమలు పుట్టకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు దోమలు కుట్టకుండా దోమతెరలు, ఇతర రక్షణ పద్ధతులు పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇళ్లలోని నీటి నిల్వలను తొలగించి దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా చూడాలని వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది ఇంటింటా పర్యటించి నీటి నిల్వలను పరిశీలించారు. దోమల లార్వా పెరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు తగిన సూచనలు చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే నివారణ చర్యలు పాటించడం ముఖ్యమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, సీఓఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ హేమలత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వంలో ముందుకు దూసుకుని వెళుతున్న కూటమి జెడ్పీటిసి అభ్యర్థి



మడకశిర నవంబర్ 2 సీమ వార్త: స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి జెడ్పీటిసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప ప్రచార పర్వంలో ముందుకు దూసుకుని వెళుతున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే రెండుసార్లు ప్రచార కార్యక్రమం చేపట్టి తన అభ్యర్థి గెలుపుకు పునాదులు వేసుకున్నారు. సోమవారం మండల పరిధిలోని ఆమిదాల గొంది, గౌరీపురం, ఈ రామగిరి, డి రామగిరి తదితర గ్రామాలలో ప్రచారం ముమ్మురం చేశారు. కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ తనకు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా గుండుమల చంద్రప్ప ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రచారానికి ఒక్కరోజే వ్యవధి ఉండటంతో మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేపట్టి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నాగభూషణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, టీడీపల్లి మంజునాథ్, సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వర ఆలయంలో భక్తిప్రపత్తులతో స్వామి, అమ్మవార్ల సేవా కార్యక్రమం



ప్రొద్దుటూరు, నవంబరు 2, (సీమవార్త): పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మిరవణి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లకు భక్తిపూర్వకంగా మొక్కులు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన మిరవణి సందర్భంగా భక్తులు దైవనామ స్మరణతో ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. అనంతరం స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కోలాహలంగా యశోద కేశవయ్య ఇంటింటి ప్రచారం.

:-గెలుపే లక్ష్యంగా కృషి చేద్దామని పిలుపు

:-ఎంపీటీసీ లు ఫీరిబాయి, ముత్యాలునాయక్, రాజశేఖర్ లను గెలిపించండి.

:-గ్రామాలలో మంత్రి సవిత ఓటర్లకు పిలుపు.






పెనుకొండ అక్టోబర్ 2సీమవార్త. మండలం లోని శెట్టిపల్లి, రాంపురం, మరువపల్లి, కురుబవాండ్లపల్లి పంచాయతీ లో సోమవారం పెనుకొండ మండల టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య, మంత్రి సవిత తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అత్యంత కోలాహలంగా సాగిన ప్రచార కార్యక్రమంలో యశోద కేశవయ్యకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గ్రామాలలో అడుగుపెట్టిన నేతలకు ప్రజలు, మహిళలు హారతులతో, బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యశోద కేశవయ్య మాట్లాడుతూ అభివృద్ధిని చూసి టీడీపికి ఓటు వేయాలన్నారు. రెండున్నర సంవత్సరాలుగా మంత్రి సవిత రూ.750 కోట్లతో నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. త్రాగు నీటి సమస్యను పరిష్కరించిందని ఓటర్లకు వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేసి,భారీ మెజారిటీతో విజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల మద్దతు తో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం -- కొత్తపల్లి మహేంద్ర

బీరువా గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



బొమ్మనహల్, నవంబర్ 2 (సీమ వార్త): బొమ్మనహల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర శిదరగట్ట, డి వన్నూరు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటి వసతి, వీధిలైట్ల వంటి మౌలిక సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించి, ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి తన ఎన్నికల గుర్తు అయిన బీరువా గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తానని మహేంద్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కొత్తపల్లి బ్రదర్స్ మరియు ప్రచారంలో పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటువేద్దాం రాజన్న రాజ్యం తీసుకువద్దాం

-- వైసీపీ ఎంపీటీసీ 3 అభ్యర్థి ముమ్మర ప్రచారం

సోమందేపల్లి నవంబర్2 తెలుగు స్వరం: ఫ్యాన్ గుర్తుకు ఓటువేద్దాం రాజన్న రాజ్యం తీసుకువద్దాం అని వైసీపీ ఎంపీటీసీ 3 అభ్యర్థి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీటీసీ 3 పరిధిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా.. రంగంలోకి దిగనున్న మున్సిపల్ బృందాలు



ప్రొద్దుటూరు, నవంబర్ 02, (సీమవార్త): రానున్న వర్షాల దృష్ట్యా పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు వర్షాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక రాపిడ్ యాక్షన్ టీమ్‌తో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలైన మోర్ సూపర్ మార్కెట్, జంగంపేట, రాజీవ్ సర్కిల్ ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించేందుకు మోటార్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన, చిన్న కాలువల్లో పూడిక, చెత్తాచెదారాన్ని తొలగించి నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీ, 10 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. తాగునీరు, వీధి దీపాల సమస్యలకు అసిస్టెంట్ ఇంజనీర్ కె. సురేంద్రనాథ్ రెడ్డి (77995 72160), పారిశుధ్య సమస్యలకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రమేష్ (90142 65600)ను సంప్రదించాలని కోరారు. వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు తాగునీటిని కాచి వడగట్టి వినియోగించాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.

దోమల నియంత్రణతోనే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట

బొల్లవరంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే.. ప్రజలకు అవగాహన



ప్రొద్దుటూరు, నవంబర్ 2 (సీమవార్త): సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పట్టణంలోని బొల్లవరం ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహాయ మలేరియా అధికారి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు వ్యాధుల నివారణ మార్గాలను వివరించడంతో పాటు ఇంటింటా పర్యటించి లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాధు శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల్లో అపరిశుభ్రత, నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండే పాత్రలు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. దోమలు పుట్టకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు దోమలు కుట్టకుండా దోమతెరలు, ఇతర రక్షణ పద్ధతులు పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇళ్లలోని నీటి నిల్వలను తొలగించి దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా చూడాలని వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది ఇంటింటా పర్యటించి నీటి నిల్వలను పరిశీలించారు. దోమల లార్వా పెరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు తగిన సూచనలు చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే నివారణ చర్యలు పాటించడం ముఖ్యమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, సీఓఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ హేమలత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో గ్రామ ప్రజలకు పోలీసుల అవగాహన కల్పిస్తున్న ముదుగుబ్బ సీఐ



ముదిగుబ్బ నవంబర్ 2 సీమ వార్త ముదిగుబ్బ: ఈరోజు సాయంత్రం ముదిగుబ్బ మండలంలోని దొరిగల్లు గ్రామంలో సీఐ రామ సుబ్బయ్య తన సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎవరూ నేర కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కదిరి జనసేన పార్టీ అధ్యక్షుడు భైరవ ప్ర...సాద్ విస్తృత ప్రచారం..

కమలం గుర్తుకు, గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థిస్తున్న కూటమి నాయకులు.....





నంబులపూలకుంట:నవంబర్ 02 (సీమవార్త): స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటిసి, ఎన్నికల్లో భాగంగా ఎన్డీ కుంట మండల జడ్పిటిసి అభ్యర్థిగా కసేట్టి శివమ్మ ఎన్.పి.కుంట2 ఎంపీటీసీ అభ్యర్థి నల్లబల్లి అశోక్ గెలిపించుకోవాలని కోరుతూ కదిరి నియోజ వర్గం జనసేన పార్టీఇంచార్జీ భైరవ ప్రసాద్ , కూటమి నాయకుడు కసేట్టి రామ్మోహన, కూటమి నాయకులు సోమవారం ఎన్ పికుంట, వంకమద్ది,వీటితోపాటు పలు గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా చెప్పాం చేస్తున్నాం అనే విధంగా విశ్వాసం నుంచి వికాసం వైపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తోందని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారం , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి అపార అనుభవం , ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సుదీర్ఘ ఆలోచన వల్లే ఇది సాధ్యం అవుతోందని ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అందుకే ప్రజలు కూడా ఆలోచన చేసి కూటమి అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుపై , గాజుగ్లాస్ గుర్తుపై , సైకిల్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.వీరితో పాటుగా ఎన్డీఏకూటమి నాయకులు కొంతమంది రవీంద్ర, దండోరా రెడ్డప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభ కార్యక్రమానికి హాజరైన ఆర్టీసీ సిబ్బంది



మడకశిర నవంబర్ 2 సీమ వార్త పట్టణంలోని ఆర్టీసీ డ్రైవర్ ఎన్.ఆర్ ఆంజనేయులు కుమారుడి వివాహం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది జయసింహ, చీపేటి రామాంజనేయులు, గోవిందపురం వెంకటేష్, పురుషోత్తం, నారాయణప్ప మడకశిర డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

తాడిపత్రి మున్సిపల్ ఫలితాలపై భారీ బేటింగులు

టీడీపీ మెజారిటీపై పందాలు!



తాడిపత్రి, నవంబర్ 2 సాయంత్రం (సీమ వార్త): తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తాడిపత్రిలో బేటింగ్ జోరుగా సాగుతోంది. రేపు నవంబర్ 3న కౌంటింగ్ నేపథ్యంలో టీడీపీకి ఎంత మెజారిటీ వస్తుందనే అంశంపై భారీగా పందాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.48 వార్డులకు గాను టీడీపీకి 30 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 18 వార్డులు మరియు చైర్ పర్సన్ పీఠం కూడా టీడీపీదేనని బేటింగ్ రాయుళ్లు లెక్కలు వేస్తున్నారు.ఒక్కో వార్డు ఫలితంపై వేలల్లో బేటింగ్ జరుగుతుండగా, మొత్తం మున్సిపాలిటీ మెజారిటీ మరియు చైర్ పర్సన్ మెజారిటీపై లక్షల్లో పందాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోలింగ్ సరళిని బట్టి టీడీపీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని బేటింగ్ ముఠాలు అంచనా వేస్తున్నాయి.అయితే ఇది అధికారికంగా నిర్ధారణ కాలేదు. పోలీసులు బేటింగ్ పై నిఘా పెట్టినట్లు సమాచారం.గమనిక: బేటింగ్ చట్టరీత్యా నేరం. ఈ వార్త కేవలం ప్రచారంలో ఉన్న సమాచారం ఆధారంగా ఇవ్వడం జరిగింది.

అనాథ వృద్ధుడికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, నవంబర్ 2 (సీమవార్త): అన్నారం గ్రామానికి చెందిన నెట్ల నాగరాజురెడ్డి అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు. ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌కు సమాచారం అందడంతో వెంటనే స్పందించి, సోమవారం స్థానిక హిందూ శ్మశానవాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కోశాధికారి భార్గవ్ సాయి, సతీష్, కిరణ్ కుమార్, నవీన్, ప్రశాంత్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఆదరణకు నోచుకోని వారికి సైతం గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవతా విలువలతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని సభ్యులు పేర్కొన్నారు.

విస్తృతంగా కూటమి అభ్యర్థులు ప్రచారం.....



టి. సుండుపల్లి, నవంబర్ 2సీమ వార్త మండల పరిధి లోని రాయవరం గ్రామపంచాయతీ జంగంపల్లిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి సుమలతకు సైకిల్ గుర్తుపై, జనసేన జడ్పీటీసీ అభ్యర్థి బుక్కే మంగే నాయక్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు తమ విలువైన ఓట్లను కూటమి అభ్యర్థులకు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. భావితరాల భవిష్యత్తును కాపాడుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామా శ్రీనివాస్, రెడ్డి రాణి, వంటెరు రాజగోపాల్, మున్నా, మచ్చా లక్ష్మీనారాయణ, అంచల అశోక్, ధనశేఖర్, నాగేశ్వర, తెలుగుదేశం నాయకులు బాలయ్య, రవీంద్ర, ఫయాజ్ తదితర కూటమి నాయకులు, స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంతో చెలగాటమాడితే చర్యలు తప్పవు: కమిషనర్ హెచ్చరిక



ప్రొద్దుటూరు, నవంబర్ 02, (సీమవార్త): పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు. జిన్నా రోడ్డులోని ఉర్దూ పాఠశాల పరిసరాలు, శ్రీనివాసనగర్, మడూరు కాలువ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చెత్త సకాలంలో తొలగించకపోవడం, మురుగునీటి కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ పారిశుధ్య సేవలు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌పై అసహనం వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తొమ్మిది మంది కోవిడ్ వర్కర్లను విధుల నుంచి తొలగించాలని, ఇద్దరు శానిటేషన్ సెక్రటరీలను సస్పెండ్ చేయాలని సిఫారసు చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లకు చార్జి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యం కోసం మున్సిపాలిటీ ఏటా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నప్పటికీ ప్రజలకు ఆశించిన స్థాయిలో సేవలు అందకపోవడం ఆమోదయోగ్యం కాదన్నారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించి ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మీ ఓటు... నిన్నటి అరాచకానికా నేటి అభివృద్ధి కా.

....వైసీపీ కి ఓటు వేసి మీ ఓటు వృధా చేయకండి

.....డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి

.....జడ్పీటీసీ, ఎంపీపీ, 22 ఎంపీటీసీ లను గెలిపించండి

.....గోరంట్ల బీజేపీ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ

.... పాల్గొన్న పరిశీలకులు... నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్.







గోరంట్ల నవంబర్ 2 సీమ వార్త త్వరలో జరగబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో మొత్తం 22 గెలిచి గొడ్డలి పార్టీ కి చెక్ పెడతాం అన్నారు గోరంట్ల మండల బీజేపీ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, సోమవారం గోరంట్ల లోని బస్టాండ్ సర్కిల్, అన్నా క్యాంటిన్ ఏరియాల్లో 4 వ వార్డ్ కూటమి ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు తరుపున ప్రచారం చేసారు, టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్, జనసేన కన్వీనర్ సంతోష్, మైనారిటీ నాయకుడు ఉమర్ ఖాన్ కలిసి ముమ్మర ప్రచారం చేసారు, జడ్పీటీసీ అభ్యర్థి జనసేన పార్టీ గ్లాస్ గుర్తుకు, ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేయండి అని ఓటర్లని ఓటు అడిగారు లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీధర్, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో వైసీపీ పాలనలో జరిగిన అరాచకం చూసారు, ఇప్పుడు మా అభివృద్ధి చుడండి, మీ ఓటు వైసీపీ కి వేస్తె ఆ ఓటు వృధా అవుతుందని బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు.

జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్యను, ఎంపీటీసీ ఫీరిబాయి,, తిరుపాల్ నాయక్,రాజశేఖర్ నుభారీ మెజారిటితో గెలిపించండి.

:-మంత్రి సవిత పిలుపు.

:-గ్రామల్లో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.

:-ప్రచారంలో దూసుకు కేళ్తున్న యశోదకేశవయ్య..... ఎంపీటీసీలు





పెనుకొండ అక్టోబర్ 2 సీమవార్త. రాజకీయ నాయకుడంటే కేవలం ఎన్నికల సమయంలో కనిపించే వ్యక్తి మాత్రమే కాదని ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వ్యక్తి యశోదకేశవయ్య అని అలాంటి వ్యక్తిని ప్రజలు ఆకాండ మెజారిటీతో గెలిపించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి మంత్రి సవిత స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శెట్టిపల్లి పీరీబాయ్, రాంపురం పరిధిలో హనుమప్పపల్లి, రాంపురం, మరువపల్లి, ఎర్రమంచి ఈరజిన్నా తరపున ముమ్మర ప్రచారం నిర్వహించెరు. కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య ఎంతో మంచి మనిషి అని అలాంటి వ్యక్తినిగెలిపించుకుంటే ప్రజల కష్టాలలో తోడు ఉంటారన్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే ఇట్టే ఆదుకునే ఆత్మీయులు అని పేర్కొన్నారు. మండలం లోని ప్రతి ఎంపీటీసీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు ఇప్పటికే 750 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, బ్రిడ్జిలు, భవనాలు, పాఠశాలలు నిర్మించడం జరిగిందన్నారు. మీ చల్లని దీవెనలు అందిస్తే నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానన్నారు.జనవరి నుంచి కొత్త పింఛన్లు, ఇంటి స్థలాలు త్వరలో అందిస్తామన్నారు. అభ్యర్థులతోపాటు నాయకులు శ్రీనివాసులు, మరువపల్లి రాము, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో టెన్షన్ టెన్షన్.. టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ

రెండు వర్గాల మధ్య రాళ్ల దాడులు.. ధ్వంసమైన కార్లు, ఫర్నిచర్

యాడికి చేరుకున్న పోలీసు బలగాలు

పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన జేసీ ప్రభాకర్ రెడ్డి



యాడికి, నవంబర్ 02 (సీమ వార్త) యాడికి మండలంలో టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇరు వర్గాల మధ్య మొదలైన వాగ్వాదం క్రమంగా పెరిగి రాళ్లు రువ్వుకునే పరిస్థితికి దారితీసినట్లు సమాచారం. ఈ ఘటనలో వైసీపీకి చెందిన ఫారూఖ్ ఇంటి వద్ద రెండు కార్లు ధ్వంసమైనట్లు, ఇంట్లోని సామగ్రికి నష్టం వాటిల్లినట్లు సమాచారం. అలాగే టీడీపీ పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించిన వైసీపీ వర్గానికి చెందిన వ్యక్తులు కుర్చీలు, ఇతర ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు సమాచారం. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఈ ఘటనతో యాడికిలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అదనపు పోలీసు బలగాలు యాడికి చేరుకుని బందోబస్తు చేపట్టాయి. టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన జేసీ ప్రభాకర్ రెడ్డి ఘటన నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి యాడికిలోని టీడీపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, నాయకులు మరియు కార్యకర్తలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని, సంయమనం పాటించాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ ఆర్. శ్రీనివాసులు హెచ్చరిక ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగకుండా సీఐ ఆర్. శ్రీనివాసులు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలకు దిగినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పరిస్థితిని బట్టి లాఠీచార్జి చేయాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిసింది. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. యాడికిలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. ప్రజలకు విజ్ఞప్తి: రాజకీయ విభేదాలను ఘర్షణలుగా మార్చుకోకుండా శాంతియుతంగా వ్యవహరించాలని, వదంతులను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎల్ నినో ప్రభావం- తీవ్రమైన కరువులో కళ్యాణదుర్గం

--కరువు నివారణ కోసం సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలి

-- కేంద్ర కరువు పర్యటన బృందానికి వినతిపత్రం

-- ఆర్ అండ్ బి అతిథి గృహంలో కేంద్ర కరువు బృందాన్ని కలసిన సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్, ఉత్తమ సమాజ సేవా అవార్డు గ్రహీత కిషోర్ కుమార్, ఎన్జీవో కార్యదర్శి రాకేష్

కళ్యాణదుర్గం, నవంబర్ 2 సీమవార్త ఎల్ ని నో ప్రభావంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ప్రతికేందుకు వలసలు వెళుతున్నారని శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో సీనియర్ జర్నలిస్టు, సామాజిక సేవా కార్యకర్త కండే లింగ ప్రసాద్, ఉత్తమ సమాజసేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ కుమార్ చౌదరి, ఎన్జీవో సంఘం కార్యదర్శి రాకేష్ కేంద్ర కరువు పర్యటన బృందానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని చెరువులు, కుంటలను నింపడంతో పాటు బీటీపీ ప్రాజెక్టుకు కేటాయించిన 4.9 టీఎంసీల నీటిని అందించాలని కోరారు. అన్ని గ్రామాలు, పట్టణాలకు శాశ్వత తాగునీటి సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని, రైతులకు 95 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పరికరాలు అందించాలని కోరారు. మామిడి, సపోటా, టమోటా పంటలకు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. విద్యారంగంలో ఇంజినీరింగ్, వ్యవసాయ, నర్సింగ్ కళాశాలల ఏర్పాటు, ప్రతి మండలంలో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల ఆధునికీకరణ చేపట్టాలని కోరారు. అదేవిధంగా వైద్య రంగంలో ప్రస్తుత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని, ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా కళ్యాణదుర్గం మండల పరిధిలోని తిమ్మసముద్రం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో సేకరించిన ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల మధ్య ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, గార్మెంట్ పరిశ్రమతో పాటు మహిళలకు ఉపాధి కల్పించే



చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఉద్యానవనాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి ఐదేళ్లపాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కరువు సమస్య నుంచి శాశ్వతంగా బయటపడటంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధించేలా వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం







బొమ్మనహాల్, నవంబర్ 2 -- సీమ వార్త బొమ్మనహాల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథరెడ్డి పాల్గొని ప్రచారాన్ని ముందుకు నడిపించారు.మండలంలోని డి. వన్నూరు, ఉంతకల్లు, తదితర గ్రామాల్లో నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రజల అవసరాలు మరియు అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి ఎం. రాజ్‌కుమార్‌తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ వారి మద్దతు కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ముఖ్యంగా అమ్మఒడి, రైతు భరోసా, చేయూత, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిందని వివరించారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబనకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా పనిచేస్తామని నాయకులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను గుర్తుంచుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థుల ప్రచారంలో భాగంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి ఎం. రాజ్‌కుమార్, మండల కన్వీనర్ ఆర్. రామాంజనేయులు, నుంకేష్ ,ఎంపీటీసీ అభ్యర్థులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కమలానికి ఓటేస్తే ఇళ్లిళ్లు వికాసం.

... గోరంట్ల 4 వ బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం.

...కూటమి అభ్యర్థులను గెలిపించండి.. ఓటర్లకు పిలుపు.

.... ప్రచారంలో..... బిజెపి జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ ఇంటింటా ప్రచారం.

.... అభ్యర్థి వెంట... పరిశీలకులు నిమ్మల శ్రీధర్, చింతా రామచంద్ర రెడ్డి,ఉమర్ ఖాన్. పసుపులేటి శ్రీనివాసులు.





గోరంట్ల నవంబర్ 02 సీమ వార్త ప్రస్తుతం జరుగుతున్న మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో గోరంట్లలోని నాలుగవ ఎంపీటీసీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేదర శ్రీనివాసులు కమలం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని భారతి జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జయం శేఖర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ నెల 5న జరిగే జెడ్పి టిసి ఎంపీటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ గోరంట్ల పట్టణంలో సోమవారం నాడు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి జియం శేఖర్ ప్రచారంలో పాల్గొన్నారు స్థానికంగా 4 వ వార్డులో కూటమి పార్టీల అభ్యర్థిగా పోటీచేసిన బిజెపి బొట్టు శ్రీనివాసులును అలాగే జెడ్పి టిసి అభ్యర్థిగా పోటీచేస్తున్న సునేత్ర యాదవ్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు.పట్టణంలోని బ్రాహ్మణ వీధి, కుమ్మర వీధి, సంత మార్కెట్ రోడ్డు, పంచాయతీ బస్టాండ్ ఏరియాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఆ ప్రాంత ఎన్నికల పరిశీలకులు నిమ్మల శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో మంత్రి సవితమ్మ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీ ఎంత పార్టీ అభ్యర్థి గెలిచి కమలం వికసిస్తేనే సమాజానికి కాంతి వస్తుందని శేఖర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం పరిశీలకులు నిమ్మల శ్రీధర్, చింతా రామచంద్రారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్ ఖాన్,బిజెపి అభ్యర్థి బొట్టు శ్రీనివాసులు అనిల్ యాదవ్ సంతోష కుమార్ గాజుల రమేష్ పూల గంగాధర్ పసుపులేటి శ్రీనివాసులు చింత రామచంద్ర రెడ్డి పరిశీలకుడు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, శంకర్ రెడ్డి,నాగరాజు యాదవ్, కొర్రు ఆంజనేయులు,నరేష్, అశోక్, సబ్బీర్ శంకర్ లక్ష్మీదేవమ్మ ముంతాజమ్మ,రామాంజినమ్మ ధర్మవరం వరలక్ష్మి, మారుతీ, కాటేపల్లి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కూటమి అభ్యర్థుల విజయమే కీలకం

...రాయదుర్గం నియోజకవర్గంలో రూ.1,350 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

...కమలం, సైకిల్ గుర్తులకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





డి.హీరేహాల్, నవంబర్ 2 (సీమవార్త): గ్రామాల్లో అభివృద్ధి పనులకు మరింత ఊతమివ్వాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతుగా నిలవాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. డి.హీరేహాల్ మండలంలోని పులకుర్తి, జాజరకల్లు, మడేనహళ్లి, ఓబుళాపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు చేపట్టడంతో పాటు తక్కువ వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.65 కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు రూ.1,350 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. అర్హులైన పేదలకు సామాజిక భద్రతా పింఛన్లను పెంచి అందించడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కార్యాచరణతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. వైకాపా అభ్యర్థులు గెలిస్తే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉందని విమర్శించారు. ప్రజల అవసరాలను గుర్తించి నిరంతరం అందుబాటులో ఉండే కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభ్యున్నతికి బాటలు వేయాలని కోరారు. కూటమి తరఫున జడ్పీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి బోయ వన్నూరుస్వామికి కమలం గుర్తుపై, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో పరిశీలకులు గుర్రప్ప, టీడీపీ మండల అధ్యక్షుడు తలారి గంగాధర్, కాదలూరు మోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ల రాజు, జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరుస్వామి,మకాశి వెంకటేశులు,నాగయ్య, తాయప్ప,మైనారిటీ నాయకుడు ఖాసింపీరా టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

2028 సంక్రాంతి కల్లా అన్ని చెరువులు నింపుతాం

ఇలాంటి ప్రలోభాలకు లొంగవద్దు

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



అమరాపురం నవంబర్ 2 ఆంధ్రప్రభ స్థానిక సంస్థల సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బసవనపల్లిలో తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం ఎమ్మెల్యేకి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ కి పలికారు. మండలంలోని బసవనపల్లి, ఆలద పల్లి, శివరం, హేమావతి, నిద్ర గట్ట, మద్దనకుంట, హల్లుకూర్, అమరాపురం, తమ్మడేపల్లి మరియు వలస పంచాయతీ కేంద్రాలలో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ మల్లికార్జున, పరమేశ్వరప్ప, చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ప్రకృతి ప్రభావం వల్ల వర్షపాతం అతి తక్కువ నమోదు అయిన విషయము అందరికీ తెలిసిందే. కావున ఉన్నట్టుండి నడుస్తున్నాడు ఆగిపోతున్నటువంటి బోర్లు కాస్త త్రాగునీటి సమస్య తీవ్రత ఎక్కువైంది. ఇప్పటికే మండలంలో వందల బోర్లు వేపిచ్చినాము నీటి సమస్య తీవ్రత ఎక్కువైంది. దీనిని అధిగమించడానికి శ్రీరామ్ రెడ్డి తాగు నీటి పథకం ద్వారా అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా చేసి తాగునీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా 2028 సంక్రాంతి కల్లా అమరాపురం మండల లో ఉన్న అన్ని చెరువులు నింపుతామని ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం ఈ మండలానికి సిసి రోడ్లు ఇళ్ల పట్టాలు తదితర అభివృద్ధి పనులలో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. సంక్షేమ పథకంలో కూడా కూటమి ప్రభుత్వం ఈ అలలేని కృషి చేసింది అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కొన్ని ఆడారు. ఏమైనా అభివృద్ధి చేయాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. కల్లిబిల్లి మాటలతో వైకాపా నాయకులు ఓట్లు అడుగుతారు. వాళ్ళ మాటలను నమ్మి మోసపోకండి అని వారు తెలియజేశారు. అభివృద్ధి చేయాలన్న సంక్షేమం చేయాలన్న అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారు సూచించారు. తద్వారా మండలంలో ఉన్నటువంటి 16 ఎంపీటీసీ స్థానాలకు, జడ్పిటిసి అభ్యర్థి అయిన శివ రుద్రప్పకు మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కేఎన్ఎం రత్నమ్మ నరసింహమూర్తి, మాజీ జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, విశ్వేశ్వరప్ప,మాజీ సర్పంచులు లోకేష్ హనుమంతరాయప్ప కుమారస్వామి ప్రకాష్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ ధనుంజయ క్లస్టర్ కన్వీనర్ నవీన్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, చెన్నప్ప, నాయకులు దేవగానపల్లి మంజునాథ్, దాదు, కేఎన్ఎం శివకుమార్, రామచంద్ర యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జై కుమార్, డీలర్ల అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్లు రంగస్వామి, రంగయ్య, వీరభద్ర నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు పక్కా ఏర్పాట్లు.

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- కౌంటింగ్ కోసం ఎనిమిది గదులు.. ప్రత్యేకంగా చైర్మన్ ఓట్ల లెక్కింపు
- కౌన్సిలర్ అభ్యర్థికి ఒక ఏజెంట్, ఒక రిలీవర్‌కు అనుమతి
- చైర్మన్ అభ్యర్థికి 30 మంది కౌంటింగ్ ఏజెంట్లకు అవకాశం
- పోలీస్ 30 యాక్ట్ అమలు.





హిందూపురం: నవంబర్ 2 సిమ వార్త. పురపాలక ఎన్నికల నిర్వహణకు ఏ విధంగా సహకరించారో అదే విధంగా మంగళవారం జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి కూడా సహకరించి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తయ్యేలా చూడాలని కోరారు. మంగళవారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో సోమవారం కమిషనర్ మల్లికార్జున, డీఎస్పీ రవిబాబు వివిధ రాజకీయ పార్టీల తరఫున చైర్మన్, కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, ఏజెంట్ల నియామకం, ఓట్ల లెక్కింపు విధానంపై కమిషనర్ వివరించారు. ఒక్కో కౌన్సిలర్ అభ్యర్థికి ఒక కౌంటింగ్ ఏజెంట్, ఒక రిలీవర్‌ను నియమించుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందన్నారు. అలాగే చైర్మన్ అభ్యర్థి తరఫున మొత్తం 30 మంది కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చని తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం సాధారణ బ్యాలెట్ పత్రాల లెక్కింపు ప్రారంభిస్తామని వివరించారు. వార్డుల వారీగా కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లను వేరు చేసి, 25 ఓట్ల చొప్పున కట్టలు కడతామన్నారు. చైర్మన్ అభ్యర్థికి సంబంధించిన ఓట్లను ప్రత్యేకంగా ఆరో కౌంటింగ్ హాల్‌కు తరలించి లెక్కింపు చేపడతామని తెలిపారు. మొత్తం ఓట్ల లెక్కింపు కోసం ఎనిమిది గదులను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొదటి గదిలో నాలుగు వార్డులు, రెండవ గదిలో ఎనిమిది వార్డులు, మూడవ గదిలో తొమ్మిది వార్డులు, నాలుగవ గదిలో ఐదు వార్డులు, ఐదవ గదిలో ఎనిమిది వార్డులు, ఏడవ గదిలో ఎనిమిది వార్డులు, ఎనిమిదవ గదిలో ఎనిమిది వార్డుల ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఆరో గదిలో చైర్మన్ అభ్యర్థులకు సంబంధించిన ఓట్లను లెక్కిస్తామని పేర్కొన్నారు. కౌన్సిలర్ స్థానాల ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం చైర్మన్ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం 30 టేబుళ్లను ఏర్పాటు చేస్తామని కమిషనర్ వివరించారు. అప్పటివరకు ఆరో కౌంటింగ్ హాల్‌లో పది టేబుళ్ల ద్వారా చైర్మన్ ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. ఈ సమయంలో ఒక్కో చైర్మన్ అభ్యర్థి తరఫున ఒక్కొక్కరి చొప్పున పది మంది ఏజెంట్లకు మాత్రమే హాల్‌లోకి అనుమతి ఉంటుందని, రిలీవర్ మిగిలిన 20 మంది ఏజెంట్లు బయట వేచి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు నేపథ్యంలో పట్టణంలో 144 సెక్షన్‌తో పాటు పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉంటాయని తెలిపారు. ఎక్కడా నలుగురికి మించి ప్రజలు గుమిగూడేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పోలీసులకు, అధికారులకు ఏ విధంగా సహకరించారో అదే విధంగా కౌంటింగ్ సమయంలోనూ సహకరించాలని అభ్యర్థులు, రాజకీయ నాయకులకు సూచించారు. ఎవరూ నిబంధనలు ఉల్లంఘించరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, టౌన్ ప్లానింగ్ అధికారి అబ్దుల్ సత్తార్, నిజాముద్దీన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం జడ్పిటిసి అభ్యర్థి గోల్డ్ లక్ష్మి వెంకటేష్ విస్తృత ప్రచారం



కళ్యాణదుర్గం నవంబర్ 2 సీమవార్త కళ్యాణదుర్గం మండలం జడ్పిటిసి అభ్యర్థి గోళ్ళ లక్ష్మీ వెంకటేష్ మండలంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి అజెండాతో కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని రంగాలలో అలుపెరుగని కృషితో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశీస్సులతో అభివృద్ధిలో తాను సైతం అంటూ కళ్యాణదుర్గం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆమె ప్రచారముశ్రీశీ పేర్కొంటున్నారు. ఈ గ్రామానికి వెళ్లిన ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. జడ్పిటిసి అభ్యర్థి గోళ్ళ గోల్డ్ లక్ష్మీదేవి భర్త గోళ్ళ గోళ్ళ వెంకటేశులు సీనియర్ తెలుగుదేశం నాయకుడుగా గతంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేసే ప్రజల అభిమానాన్ని చేరుకున్న నేతగా గుర్తింపు ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆయన విశేషంగా కృషి. ప్రస్తుతం మండల కన్వీనర్ గా పనిచేస్తూ పార్టీలో మంచి గుర్తింపు ఉంది. ఇలాంటి రాజకీయ నేపథ్యం ఉన్న జడ్పిటిసి అభ్యర్థి గోళ్ల లక్ష్మీదేవి వెంకటేష్ మండల ప్రజల కష్టాలు ఇబ్బందులు పట్ల మంచి అవగాహన ఉన్న మహిళా నేతగా ఎన్నికలలో పోటీ చేయడానికి మండల ప్రజలు కూడా స్వాగతిస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే సురేంద్రబాబు ఓబులాపురం ముద్దినాయన పల్లి తిమ్మసముద్రం రుచి కొట్టాల తాండ మాలిరేవు తదితర గ్రామాలలో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, బి టి పి కుందుపి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు, తిమ్మసముద్రం గ్రామంలో పరిశ్రమల ఏర్పాటు చేసి ప్రపంచ పటంలో నిలిపేందుకు కృషి జరుగుతోందని చేసిన ప్రచారం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది అభివృద్ధి కోసం టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన చేసిన ప్రకటన ప్రజల హృదయాలను హత్తుకుంది ఈ నేపథ్యంలో కళ్యాణ్ దుర్గం మండల పరిధిలో జరుగుతున్న గోళ్ల లక్ష్మి ప్రచారానికి సోమవారం ఎమ్మెల్యే మేనల్లుడు టిడిపి నేత దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆమె విజయం కళ్యాణదుర్గం మండల అభివృద్ధికి మార్గం కావాలని ప్రజల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

తాడిపత్రి మున్సిపల్ ఫలితాలపై భారీ బేటింగులు

టీడీపీ మెజారిటీపై పందాలు!

తాడిపత్రి, నవంబర్ 2 సీమ వార్త : తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తాడిపత్రిలో బేటింగ్ జోరుగా సాగుతోంది. రేపు నవంబర్ 3న కౌంటింగ్ నేపథ్యంలో టీడీపీకి ఎంత మెజారిటీ వస్తుందనే అంశంపై భారీగా పందాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. 48 వార్డులకు గాను టీడీపీకి 30 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 18 వార్డులు మరియు చైర్ పర్సన్ పీఠం కూడా టీడీపీదేనని బేటింగ్ రాయుళ్లు లెక్కలు వేస్తున్నారు. ఒక్కో వార్డు ఫలితంపై వేలల్లో బేటింగ్ జరుగుతుండగా, మొత్తం మున్సిపాలిటీ మెజారిటీ మరియు చైర్ పర్సన్ మెజారిటీ పై లక్షకు రెండు లక్షలు చొప్పున లక్షల్లో పందాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోలింగ్ సరళిని బట్టి టీడీపీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని బేటింగ్ ముఠాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఇది అధికారికంగా నిర్ధారణ కాలేదు. పోలీసులు బేటింగ్ పై నిఘా పెట్టినట్లు సమాచారం. గమనిక: బేటింగ్ చట్టరీత్యా నేరం. ఈ వార్త కేవలం ప్రచారంలో ఉన్న సమాచారం ఆధారంగా ఇవ్వడం జరిగింది.

చేసిన మంచి చుడండి....అభివృద్ధి కి పట్టం కట్టండి

...డబల్ ఇంజన్ సర్కార్ స్పీడ్ చుడండి

....కూటమి అభ్యర్థులను గెలిపించండి.... పలు ఎంపీటీసీల పరిశీలకులు నిమ్మల శ్రీధర్.



గోరంట్ల నవంబర్ 2 సీమ వార్త. గోరంట్ల మండల వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి చుడండి, మంచిని గెలిపించండి అన్నారు గోరంట్ల టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్, సోమవారం పట్టణం లోని 4 వ వార్డులో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు తరుపున జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు జీఎం శేఖర్, బీజేపీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనసేన కన్వీనర్ సంతోష్, మైనారిటీ నాయకుడు ఉమర్ ఖాన్ తో కలిసి విస్తృత ప్రచారం చేసారు నిమ్మల శ్రీధర్, గతంలో గోరంట్ల లో త్రాగు నీరు ఇబ్బంది ఉండేది అని, రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి సవితమ్మ గోరంట్ల లో ప్రతి సమస్య తీరుస్తూ ముందుకు వెళ్తున్నారు అన్నారు, ప్రతి ఓటరు తమ విలువైన ఓటని జడ్పీటీసీ అభ్యర్థి అనిల్ భార్య గ్లాస్ గుర్తుకు, ఎంపీపీ అభ్యర్థి పులేరు నరేష్ కోసం,4 వ బ్లాక్ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు కమలం గుర్తుకు ఓటు వేయాలని, 22 ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం మీ విలువైన ఓటు కూటమి అభ్యర్థులకు వేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ పేర్కొన్నారు.

కొడుకు గెలుపు కోసం తల్లి ఇంటింటి ప్రచారం



బొమ్మనహాల్ నవంబర్ 2:(సీమ వార్త):బొమ్మనహాల్ మండలం గోవిందవాడ-1 ఎంపీటీసీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి. సోమనాథ్ తరపున ఆయన తల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన కుమారుడిని గెలిపించాలని కోరుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి చేతులు జోడించి అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్య, వైద్య సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఓటర్లకు వివరించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన కుమారుడిని గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడుగా నిలుస్తామని ఆమె ఓటర్లకు భరోసా కల్పించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నె కొత్తపల్లి మండలం జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించుకుందాం అభివృద్ధి చేద్దాం పరిటాల సునీత.







చెన్నె కొత్తపల్లి నవంబర్‌బి02. సీమ వార్త.. మండల కేంద్రంలోని సోమవారం జెడ్పిటిసి ఎంపిటిసి ప్రచారంలో.. పాల్గొన్న పరిటాల సునీత. ముష్టి కోవెల. గ్రామంలో పరిటాల రవి రాజకీయం చేయకముందే టిడిపి ఎప్పుడు. ఏ ఎన్నికలు పెట్టిన తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుంది. ఇప్పుడు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ. ఎప్పుడు నుంచి తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉంది కాబట్టి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని. పరిటాల సునీతమ్మకు స్వాగతం పలికాను. మీ ఊర్లో ఎంపీటీసీ అభ్యర్థిని గెలిపించి అఖండ మెజారిటీతో గెలిపించాలని నేనువిజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా న్యామద్దల గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థ1 కి రాములమ్మ 2బికురవ పెద్దన్న. అఖండ మెజారిటీ గెలిపించాలని ప్రజలను ఉద్దేశించి. అమ్మ మాట్లాడుతూ ఇప్పటివరకే ఈ గ్రామాలలో 40 లక్షల రోడ్లో వేసామని. చూపించారు అయితే వీరిద్దరితోపాటు జడ్పిటిసి అభ్యర్థి శివలక్ష్మికిని ఓటు వేసి గెలిపించాలని వారు హోటల్ లో అభ్యర్థించారు. అదేవిధంగా చెన్నె కొత్తపల్లిలో 1బిఎంపీటీసీ స్థానం బరిలో సూర్యనారాయణ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించాలని పరిటాల సునీతమ్మ అభ్యర్థులను కోరారు. జడ్పిటిసి అభ్యర్థి కన్వీనర్ ముత్యాల రెడ్డి భార్య శివలక్ష్మి మొత్తం మండల వ్యాప్తంగా భారీ మెజారిటీతో గెలిపించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అయితే గ్రామాలలోకి ఈ మూడు గ్రామాలలో రెండు కోట్లు గ్రామపంచాయతీలకు డబ్బులు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పరిటాల సునీతమ్మకు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలను మహిళలు కూడా మనం చేసే అభివృద్ధిని చూసి. టిడిపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామాలలో 13 ఎంపిటిసి స్థానాలు గాను. 8 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పిటి స్థానంలో ఉండడంతో ప్రతి మహిళ ప్రత్యేక పురుషుడు సైకిల్ గుర్తుకు వేటి ఓటేసి గెలిపించాలని. మాజీ మంత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. . అయితే మన ఎంపీటీసీ అభ్యర్థిని లు. జడ్పిటిసి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. మను మేనిఫెస్టోలో చెప్పినవన్నీ చేస్తున్నాం చేసి చూపిస్తున్నాం. అని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు1. ఫోటో రేట్ అప్ న్యామద్దలలో ప్రచారంలో పాల్గొన్న సునీత. చెన్నె కొత్తపల్లి లో మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతున్న దృశ్యం

ప్రజల ఆశీర్వాదమే మా బలం.

.....పోతుకుంట, రావులచెరువులో ఎన్నికల ప్రచారంలో మంత్రి

....గ్రామీణ ప్రాంతాల్లో ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది.

....ప్రతి గ్రామానికి రహదారి.. ప్రతి ఇంటికీ తాగునీరు.. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

అభివృద్ధి మా అజెండా.. సంక్షేమం మా నిబద్ధత.. ప్రజల ఆశీర్వాదమే మా బలం.

గతంలో వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలు, కబ్జాలు,కమిషన్లు.

నేడు అభివృద్ధి, సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత ఓటింగ్.

దౌర్జన్యాల ధర్మవరం నుంచి అభివృద్ధి ధర్మవరం నియోజకవర్గం దిశగా ముందడుగు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.





ధర్మవరం నవంబర్ 02 సీమ వార్త : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం రూరల్ మండలంలోని పోతుకుంట ఎంపీటీసీ , రావులచెరువు మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న భీమినేని శ్వేత, పోతుకుంట ఎంపీటీసీ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న అంగజాల రాజశేఖర్ (రాజు) రావులచెరువు ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న బీదల ఈరాదేవిలకు మద్దతుగా సైకిల్, కమలం గుర్తులపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ధర్మవరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం వైఎస్సార్‌సీపీ రాజకీయ పరిస్థితిపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఆ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ఫలితాలపై ముందుగానే ఒక అంచనాకు వచ్చి, పులివెందులకు వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందో అర్థం కావడంతోనే ఆయన మొహం చాటేశారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించినట్లుగానే, ఈ నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ప్రజలకు వివరించకుండా కేవలం ఆరోపణలు, విమర్శలతోనే ప్రచారం సాగించడం సరికాదన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తమ నిర్ణయాన్ని ఓటు ద్వారా తెలియజేసి వైసిపికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా కొందరు తీవ్రమైన నేరారోపణలు

ఎదుర్కొంటున్న వ్యక్తులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని ఎక్కడైనా ఎన్నికల సమయంలో దౌర్జన్యాలకు పాల్పడితే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్సిపి దౌర్జన్యాలను గుండాయిజమును సహించేది లేదని హెచ్చరించారు. తమ ప్రభుత్వం ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికే ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణ పరిస్థితులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందని మంత్రి వివరించారు. సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడం, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ అందించడం, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందించడం వంటి పథకాలను ప్రస్తావించారు. అలాగే ఉచిత రేషన్ పంపిణీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అర్హులైన ప్రతి బిడ్డకు తల్లికి వందనం పథకం, నేతన్నలకు రూ.25,000 ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందుతోందని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇల్లు

ఇస్తామని, మంత్రి తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ, గ్రామాల అభివృద్ధికి జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌ల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గత రెండేళ్లలో స్థానిక సంస్థల స్థాయిలో సమన్వయ లోపాలు, అభివృద్ధి పనులకు ఎదురైన ఆటంకాల కారణంగా అనేక కార్యక్రమాలు ఆశించిన వేగంతో ముందుకు సాగలేకపోయాయని పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను గ్రామీణ అభివృద్ధికి కీలకమైనవిగా భావించాలని ప్రజలకు వివరించారు. ధర్మవరం నియోజకవర్గంలో తాడిమర్రి జడ్పీటీసీ స్థానానికి దేవర రాము, ముదిగుబ్బ జడ్పీటీసీ స్థానానికి గొడ్డుమర్రి ఆది నారాయణ బీజేపీ తరఫున కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని తెలిపారు. ధర్మవరం రూరల్ జడ్పీటీసీ స్థానానికి భీమినేని శ్వేత, బత్తలపల్లి జడ్పీటీసీ స్థానానికి జక్కంపూటి స్వరూప రాణి కూటమి తరఫున పోటీ చేస్తున్నారని ప్రస్తావించారు. నియోజకవర్గంలోని వివిధ స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు ఆయా పార్టీల గుర్తులపై పోటీ చేస్తున్నారని తెలిపారు. పోతుకుంట, రావులచెరువు గ్రామాల ప్రజలు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని, పోతుకుంట ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజుకు కమలం గుర్తుపై, ధర్మవరం రూరల్ జడ్పీటీసీ అభ్యర్థి భీమినేని శ్వేత, రావులచెరువు ఎంపీటీసీ అభ్యర్థి బీదల ఈరాదేవికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని మంత్రి కోరారు.

ఎన్ పోర్స్ మెంట్ దాడుల్లో హోటల్స్.....

హైదరాబాద్ : భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది.అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన చిమ్నీలు, చితికిపోయిన ఫ్లోరింగ్ నడుమ.. సిబ్బంది కనీసం ఆప్రాన్లు, హెయిర్‌నెట్స్ కూడా ధరించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నారు.లైసెన్సులు రద్దయిన 14 రెస్టారెంట్లలో శాలిబండలోని షాగౌస్ కేఫ్, నయాపూల్ హోటల్ నయాబ్, సంతోష్‌నగర్ లక్కీ రెస్టారెంట్, దిల్?సుఖ్?నగర్ మెహఫిల్, మలక్‌పేట్ సొహైల్ రెస్టారెంట్‌లతో పాటు టోలిచౌకి, సంతోష్ నగర్‌లలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి వెజ్ హోటళ్లు, గుడిమల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ ధాబా, సిద్ధిఖ్ కబాబ్ సెంట్రల్ కిచెన్, టోలిచౌకి అల్సబా, మాసబ్ ట్యాంక్ డైన్ హిల్, ఎంజేఆర్ రోడ్డులోని అక్షయ టిఫిన్స్, వెంకటేశ్వర హోటల్, రేతిబౌలిలోని అజీబో రాయల్ అరేబియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇవన్నీ తక్షణమే తమ కార్యకలాపాలను నిలిపివేయాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పారు.అలాగే, ఇంజిన్ బౌలిలోని ప్రతిష్టాత్మక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, శాలిబండ పిస్తా హౌస్, చార్మినార్‌లోని హోటల్ సబ్జీ, మండి ఎట్ 36 అరేబియన్ కిచెన్, సంతోష్‌నగర్ స్వీకార్ హోటల్,

నల్లమాడ ఎంపీటీసీ 3 అభ్యర్థి అరుణ భాయి జోరుగా ప్రచారం



నల్ల మాడ నవంబర్ 2 సీమ వార్త నల్లమాడ మండలం ఎంపీటీసీ 3 అభ్యర్థి అరుణ భాయి మద్దతుగా తెలుగుదేశం నాయకులు మద్దతు కలిసి రావడం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు మండల వ్యాప్తంగా 21 కోట్ల 17 లక్షల రూపాయలతో మండల వ్యాప్తంగా సిసి రోడ్లు వేయడం జరిగినదని అలాగే ఎంపీటీసీ 3 అభ్యర్థి పరిధిలో భారీగా సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని, చెరువాండ్లపల్లి బీటీ రోడ్డు 81 లక్షలు, ఆంజనేయ స్వామి టెంపుల్ నుంచి పెద్ద కోట్లపల్లి వరకు సిమెంట్ రోడ్డు 40 లక్షలు , సోమ గుట్టపల్లికి 7 లక్షలు వరకు, కొండ్రవారి పల్లికి 22 లక్షలతో సిమెంట్ రోడ్డు, కుటాలపల్లికి 15 లక్షలు ఖర్చు పెట్టి విస్తృతంగా రోడ్డు వేయడం జరిగినదని, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి ఆధ్వర్యంలో నల్లమడ మండలం అభివృద్ధి ఎంతో అభివృద్ధి జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఎంపీటీసీ 3 అభ్యర్థి అరుణ భాయి ముమ్మరంగా ప్రచారం చాలా సంతోషకరమని ఉంటుందని వారు తెలిపారు. నల్లమాడ ఎంపీటీసీ 3 అభ్యర్థి అరుణ భాయి మద్దతుగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, గన్ రెడ్డి, శ్రీ నరసింహులు, వైయస్ రాజారెడ్డి, శివారెడ్డి, ఎమ్మెస్ లీడర్ వనిజ, డీలర్ రమేష్ రెడ్డి, రంగరాజు, సూర్యనారాయణ రెడ్డి, ఎస్ కేశవరెడ్డి, ప్రతాపరెడ్డి, విశ్వనాథ రెడ్డి, రామచంద్ర, మల్లికార్జున రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, మహేందర్ నాయక్, శంకర్ నాయక్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

కోడు ఉల్లంఘించాడని... వైసిపి అభ్యర్థిపై కేసు నమోదు.



గోరంట్ల నవంబర్ 2 సిమ వార్త. ఈనెల 1వ తేదీన గోరంట్ల మండలము వడ్డిపల్లి గ్రామము లో రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ స్థానానికి వైస్సార్సీపీ పార్టీ తరుపున అభ్యర్థిగా ఉన్న ఆనంద్ తన 20 కార్యకర్తల తో ఎన్నికల కోడ్ను ఉల్లంఘించి బైక్ ర్యాలీ నిర్వహించడంపై డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోరంట్ల సిఐ బోయ శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. కేసు నమోదు చేయబడిన వ్యక్తులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ, బైక్ ర్యాలీ నిర్వహించటకు ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండ, మోడెల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అతిక్రమించి, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు. పెనుకొండ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ జారీ చేసిన సెక్షన్ 30 ఉ30(ఏ) ఆఫ్ పోలిస్ ఆక్ట్-1861 నిబంధనలను మరియు గోరంట్ల తహసిల్దార్ జారి చేసిన సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అతిక్రమించి ప్రజాశాంతికి భంగం కలిగించినందున వారిపై డిప్యూటీ ఎంపీడీఓ రామకృష్ణ ఫిర్యాదు పై గోరంట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ కసరత్తు.. రేసులో ఉన్నది వీరే!

హైదరాబాద్ : తెలంగాణలో నవంబర్ 14తో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హార్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది.

జిల్లేడు బండ పూర్తి చేస్తా....
23 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తా..!!

-మొదటిపేజీ తరువాయి



ఆదినారాయణ యాదవ్, ముదిగుబ్బ-1 ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి తుమ్మల నాయుడు, స్థానిక ఎన్డీఏ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు మంత్రి, ఎంపీతో పాటు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో పట్టణ ప్రజలను కలుసుకుని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముదిగుబ్బ మండలంలోని పట్టణ, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం, రైతులకు సాగునీటి వసతి మెరుగుపరచడం, ప్రజలకు తాగునీరు, మెరుగైన రహదారులు, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం వంటి అభివృద్ధి లక్ష్యాలపై మంత్రి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.

ముదిగుబ్బ అభివృద్ధికి చేపట్టిన పనులపై మంత్రి వివరణ....

ఈ సందర్భంగా ముదిగుబ్బ మండలంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, భవిష్యత్తులో ప్రతిపాదించిన ప్రాజెక్టుల గురించి మంత్రి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, సాగునీరు, రహదారులు, వైద్య, విద్యా రంగాల్లో చేపట్టిన పనులను ప్రస్తావించారు. గుంజేపల్లిలో రూ.5 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడంతో పాటు, రూ.56.58 కోట్లతో విద్యుత్ ఫీడర్ల అభివృద్ధి పనులు, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, పాత విద్యుత్ స్తంభాల మార్పు పనులు చేపట్టినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద 174 పనులకు రూ.13.63 కోట్లు, జల్ జీవన్ మిషన్-×× కింద 88 పనులకు రూ.14.58 కోట్లు కేటాయించినట్లు వివరించారు. జిల్లేడు బండ రిజర్వాయర్ పూర్తి కోసం సుమారు రూ.448.33 కోట్ల నిధుల కేటాయింపునకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉందని తెలిపారు. ముదిగుబ్బ పరిధిలో 14 కిలోమీటర్ల హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల లైనింగ్ పనులకు రూ.41 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.ముదిగుబ్బ--దొరిగల్లు, మల్లేపల్లి--పి.కొట్టాల, మలకవేముల--పి.కొట్టాల తదితర రహదారుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు పల్లె పండుగ కింద రూ.4 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. ముదిగుబ్బ పీహెచ్‌సీ ఆధునీకరణకు రూ.1.69 కోట్లు మంజూరు చేయగా, రూ.50 లక్షలతో బ్లాక్ పీహెచ్‌సీ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. పాఠశాలల మరమ్మతులు, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, పరీక్ష ఫీజుల సహాయం, పశువుల ఆసుపత్రులకు నూతన భవనాలు, మొబైల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. అనంతరం ముదిగుబ్బ మండల ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులందరిని సైకిల్, కమలం గుర్తులపై ఆశీర్వదించాలని మంత్రి మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చేసిన మేలు తోనే జనం ఓట్లు వేస్తారు..!!

చెన్నేకొత్తపల్లి నవంబర్ 02 సీమ వార్త.



రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓటువేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. కనగానపల్లి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి పాల్గొన్నారు. కోనాపురం, కనగానపల్లి గ్రామాలతో పాటు చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల, న్యామద్దల, వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి మండలం సుబ్బరాయునిపల్లి నుంచి ముష్టికోవెల గ్రామం వరకు రోడ్డుపై పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, కోనాపురం ఎంపీటీసీ అభ్యర్థి కురుబ శివలింగ, కనగానపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బోయ దాసరి పార్వతి, చెన్నేకొత్తపల్లి జడ్పిటిసి అభ్యర్థి శివలక్ష్మి, ముష్టికోవెల ఎంపిటిసి అభ్యర్థి నాగలక్ష్మమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-1 అభ్యర్థి రాములమ్మ, న్యామద్దల ఎంపీటీసీ-2 అభ్యర్థి పెద్దన్న, చెన్నేకొత్తపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి, వెంకటంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వై.అరుణ గార్లతో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే సునీతకు అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తాను గతంలో మంత్రిగా ఉన్నప్పటి కంటే ఇప్పుడే ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎక్కువ అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పెద్ద ఎత్తున చెరువులకు నీరు ఇచ్చామన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూమి ఇచ్చిన రైతులకు పూర్తి పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గతంలో తెగిపోయిన రెడ్డివారికుంట చెరువును రూ. 90 లక్షలతో పునర్నిర్మించామని.. కోనాపురం గ్రామంలో రూ.1కోటి 10లక్షలతో సీసీ రోడ్లు వేయడంతో పాటు, ఏ కాలనీకి ఏ రోడ్డు కావాలన్నా మంజూరు చేసి పూర్తి చేశామన్నారు. ఇలా చేసిన పనుల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ఓట్లు వేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద రూ. 15వేలు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో తొలగించిన పింఛన్లను కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా మరికొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసిన వెంటనే వాటన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. పరిటాల రవి ఉన్నప్పటి నుండి నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా ఉండి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పరిటాల రవి హయాం తర్వాత ఇప్పటి వరకు కనగానపల్లి జడ్పీటీసీ గెలవ లేదని.. ఈసారి ఆ గెలుపు చూపిస్తామన్నారు. కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. మంగళవారం సాయంత్రం వరకే ప్రచారం ఉంటుందని.. ఎవరూ సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ఇదే వేదికపై రాప్తాడులో జరిగిన బాలికపై ఉన్మాది ఘటన గురించి పరిటాల సునీత ప్రస్తావిస్తూ, ఆ దారుణంపై మంత్రి లోకేష్ చలించిపోయారన్నారు. ఆ బాలిక దేవుని దయ వలన త్వరగా కోలుకుని తిరిగి రావాలని నియోజకవర్గ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. మరోవైపు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ 'సూపర్ సిక్స్' పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారుల నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తూ సరికొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల ద్వారా నియోజకవర్గంలోని యువతకు స్థానికంగానే వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలన్నా, కేంద్ర, రాష్ట్ర నిధులు నేరుగా పల్లెలకు చేరాలన్నా ఓటర్లంతా కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కరువు నేలలో... అండర్ గ్రౌండ్ కు గ్రౌండ్ వాటర్..!!





అనంతపురం డెస్క్ నవంబర్ 02 సీమ వార్త.

కరువుపై అధ్యయనం చేసేందుకు వచ్చిన కేంద్ర కరువు బృందం జిల్లాలోని కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కరువు బృందం టీమ్ లీడర్ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే, కరువు బృందం సభ్యులు మహిళానోబిన్ జాతీయ పంట అంచనా కేంద్రం (వ్యవసాయ మరియు కుటుంబ సంక్షేమ శాఖ) సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా, ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ ఉ మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి, రాష్ట్ర నోడల్ అధికారి మరియు రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.ముందుగా కేంద్ర కరువు బృందం కళ్యాణదుర్గం పట్టణం వద్దనున్న (ఏపీ డెయిరీ) వద్ద లోతైన భూగర్భ జలమట్టం రీడింగ్ పరిశీలన చేశారు. వాటర్ లెవెల్ ఇండికేటర్ ద్వారా భూగర్భ నీటిమట్టం లెవెల్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత ఏడాది నవంబర్లో 12.86 మీటర్లు ఉండగా, ఈ ప్రస్తుతం 39.27 మీటర్లకు గ్రౌండ్ వాటర్ లెవెల్ పడిపోయిందని గ్రౌండ్ వాటర్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రౌండ్ వాటర్ శాఖ ఏజీపీ కార్తిక, ఏఈ గాయత్రి పలు వివరాలను తెలియజేశారు.అనంతరం కళ్యాణదుర్గం మండలంలోని గరుడాపురం రెవెన్యూ గ్రామం పరిధిలోని కుర్లపల్లి గ్రామం వద్ద రైతు జి.అశోక్ కు చెందిన పొలంలో ఉలవల పంటను కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తనకున్న మూడెకరాల పొలంలో ఖరీఫ్ లో ముందు కంది పంట వేసి నష్టపోయామని, అనంతరం ఉలవల పంట ప్రత్యామ్నాయ పంటగా సాగు చేశానని, వర్షం లేక అది కూడా పూర్తిగా నష్టపోవడం జరిగిందని తెలిపారు. తదనంతరం రైతు గోవిందరాజులుకు చెందిన పొలంలో ఐదు ఎకరాలలో సాగు చేసిన టమోటా పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ నీరు లేక టమోటా పంటను నష్టపోవడం జరిగిందని, ముందు రెండు ఎకరాల్లో పంట నష్టపోగా, మళ్లీ మూడు ఎకరాల్లో కూడా టమోటా పంట నష్టం వాటిల్లిందని, ఎకరాకు 1 లక్ష చెప్పున నష్టం వచ్చిందని, 600 అడుగులు వేసిన బోరులో కూడా నీరు రావడం లేదని తెలిపారు. రైతుల నుంచి కేంద్ర బృందం అధికారులు పలు వివరాలను ఆరా తీశారు.ఆ తరువాత కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన రైతు జి.బాబునాయుడు గారి 4.50 ఎకరాల వర్షాధార మామిడి తోటను బృందం సందర్శించింది.అనంతరం కంబదూరు మండలం ములకనూరు వద్ద రైతు తిమ్మరాయుడు కొడుకు ప్రకాష్ పొలంలో కంది పంటను కేంద్ర బృందం సభ్యులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులు శ్రీరాములు, తదితరులు మాట్లాడుతూ తాము 30 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న ఇంతటి కరువు చూడలేదన్నారు. ఈ ఏడాది జూన్ మొదట కొద్దిపాటి వర్షాలు రాగా వేరుశనగ సాగు చేయగా అనంతరం వర్షాలు లేక ఎండిపోయిందని, అనంతరం ప్రభుత్వం నుంచి అందించిన సబ్సిడీ విత్తనాలతో కంది పంటవేశామని, వర్షం పడలేదని, 20 రోజులు వర్షం రాకపోతే అది కూడా కూడా ఎండిపోతుందన్నారు. టమోటా పంట కూడా ఏప్రిల్, మే నెలలో సాగు చేయగా, దిగుబడి బాగా వచ్చిందని, అయితే కిలో రెండు మూడు రూపాయలు కూడా పోలేదని, ఎకరాకు లక్ష రూపాయలు నష్టం వచ్చిందన్నారు. ఇప్పుడు టమోటా పంట దిగుబడి రాలేదన్నారు. ఎండు గడ్డి, పశువులకు దాణా విరివిగా అందించాలని, గొర్రెల పెంపకానికి, కోళ్ల ఫారాలకు రుణాలు ఇప్పించి రైతులు ఆదుకోవాలని, ఇన్సూరెన్స్ అందించాలని, చెక్ డ్యాంలు నిర్మించాలని, వ్యవసాయానికి ఉపాధి పనులను అనుసంధానం చేయాలని పలువురు రైతులు కోరారు.అనంతరం కేంద్ర కరువు బృందం టీమ్ లీడర్ చిన్మయ్ గోట్మారే మాట్లాడుతూ అన్ని అంశాలపై సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నామన్నారు. రైతులకు నష్టపరిహారం, పంట భీమా తదితర అంశాలపై నిబంధనల ప్రకారం తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై ఇప్పటికే కొన్ని వినతిపత్రాలు అందజేయడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు. ?ఈ సమావేశంలో పాల్గొని విలువైన సలహాలు, సూచనలు అందించిన అన్ని శాఖల అధికారులకు మరియు ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు కేంద్ర కరువు బృందం పర్యటన చేయడం జరిగిందని, జిల్లాలోని ఆత్మకూరు, కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో కేంద్ర కరువు బృందం పర్యటించి క్షేత్రస్థాయిలో కరువుపై అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర కరువు బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదికలను పాజిటివ్ గానే అందిస్తారని అనుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ చంద్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో మల్లేశ్వరం ద్వీపం



మహబూబ్ నగర్ : నల్లమల అటవీ అందాలు, కృష్ణానది పరవళ్లు, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనంతో ప్రత్యేక గుర్తింపు పొందిన కొల్లాపూర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాల్లో రూ.57.63 కోట్లతో పనులు చేపట్టారు. సోమశిల ఆలయంలో రూ.6 కోట్లతో వసతి, క్యాంటీన్, పిల్లల ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. మల్లేశ్వరం ద్వీపంలో రూ.47.44 కోట్లతో 30 కాటేజీలు, స్పా, వాచ్‌టవర్, బోటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. బోటింగ్ పనులు పూర్తికాగా, ఇతర పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.చుట్టూ పచ్చని నల్లమల అటవీ ప్రాంతం.. చెంతనే పరవళ్లు తొక్కే కృష్ణానది.. ఒకేచోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం.. ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక వైభవం కలగలిసిన కొల్లాపూర్ ప్రాంతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల, పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం ప్రాంతాల్లో సుమారు రూ.57.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాయి. ఆర్నెల్లుగా కొనసాగుతున్న ఈ పనులు పూర్తయితే పర్యాటకులకు బస, బోటింగ్, వినోదం, ఆధ్యాత్మిక సందర్శన వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.కొల్లాపూర్ మండలంలోని సోమశిల శ్రీలలితా సోమేశ్వర ఆలయం ఈ ప్రాంతానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ఆలయంలోనే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు డార్మిటరీ గదులు, ప్రసాద పంపిణీ కేంద్రం, క్యాంటీన్, చిన్నపిల్లల కోసం ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయి. వీటితో కుటుంబ సమేతంగా వచ్చే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కలగనున్నాయి.మరోవైపు పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో ఉన్న ద్వీపాన్ని ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.47.44 కోట్లు మంజూరు చేసింది. ద్వీపం ప్రకృతి అందాలను ఆస్వాదించేలా 30 కాటేజీలు, స్పా ఏరియా, వాచ్‌టవర్, బోటింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. నదీ జలాల మధ్య ప్రకృతి ఒడిలో సేదతీరాలనుకునే పర్యాటకులకు ఈ ప్రాంతం ప్రత్యేక అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం ఐలాండ్ అభివృద్ధి పనులు సుమారు 30 శాతం పూర్తయ్యాయి. జూన్ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పర్యాటకశాఖ ఏఈఈ తెలిపారు.సోమశిలకు వచ్చే పర్యాటకులకు బోటింగ్ ప్రధాన ఆకర్షణగా ఉంది. కృష్ణానదిలో పడవ ప్రయాణం ద్వారా నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించే అవకాశం ఉండటంతో పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వీఐపీ పుష్కరఘాట్ వద్ద రూ.1.69 కోట్లతో బోటింగ్ సంబంధిత పనులను పూర్తి చేశారు. అదనంగా రూ.2.50 కోట్లతో బోటింగ్ షెడ్డు నిర్మించాల్సి ఉంది. ఘాట్ వద్ద పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పడవ ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతం పుష్కరఘాట్ అభివృద్ధి పనులు 40 శాతం పూర్తయ్యాయి.మొత్తంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన రూ.57.63 కోట్ల పర్యాటకాభివృద్ధి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం రూ.10.19 కోట్లు కేటాయించింది. సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాల్లో వివిధ పనులను దశలవారీగా చేపడుతున్నారు. ఇప్పటివరకు బోటింగ్ పనులు పూర్తికాగా.. ఆలయ అభివృద్ధి పనులు సగం, పుష్కరఘాట్ పనులు 40 శాతం, మల్లేశ్వరం ఐలాండ్ పనులు 30 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, నదీ విహారం, ద్వీప పర్యాటకం ఒకేచోట ఉండటం కొల్లాపూర్ ప్రత్యేకత. సోమశిల ఆలయ దర్శనంతో పాటు మల్లేశ్వరం ద్వీపంలో బస, బోటింగ్, నల్లమల ప్రకృతి అందాలను ఆస్వాదించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తయితే నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగానికి కొత్త ఊపు రావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కొల్లాపూర్ మరో ఆకర్షణీయమైన విహార గమ్యస్థానంగా మారనుంది.